ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +

మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 32 | శుక్రవారం 31 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




# నైపుణ్యం

- యువతకు ఉద్యోగాల గేట్ వేగా 'నైపుణ్యం' పోర్టల్
- ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు
- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ
- ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్ 30 :**

యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష

(మిగతా 2లో)




## రైతన్నా మీకు... మేమున్నాం..!

- చంద్రబాబు ముందస్తు చర్యలతో నష్టనివారణ...
- 46 వేల హెక్టార్లలో వరికి నష్టం...
- 14 వేల హెక్టార్లలో దెబ్బతిన్న ఉద్యాన పంటలు..
- కృష్ణాజిల్లా అవనిగడ్డలో పర్యటించి బాధిత రైతులతో మాట్లాడిన డిప్యూటి సిఎం...

**విజయవాడ, అక్టోబర్ 30 :**

ముందస్తుగా తీసుకున్న చర్యలతో తుఫాన్ నష్ట నివారణ కొంత వరకు తగ్గించ గలిగామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకు న్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడిం చారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ

(మిగతా 2లో)

## భారతీయులపై మరో దెబ్బ

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 30 :**



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి సంచలన నిర్ణయాలతో ప్రపంచ దేశాలకు నిద్ర లేని రాత్రులను మిగిల్చుతున్న డొనాల్డ్ ట్రంప్. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక ట్రంప్ తీసుకునే నిర్ణయాలతో అమెరికాకు ఎక్కువగా వలస వెళ్తున్న భారతీయులపైనే ప్రభా వం అధికంగా పడుతోంది. దీంతో అమెరికాకు వెళ్లాలంటేనే భారతీయులు భయపడుతున్నారు. ఇక ఇప్పటికే అమెరికాలో ఉన్న భారతీయులు కూడా ట్రంప్ ఎప్పుడు ఎలాంటి బాంబ్ వేస్తారోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వేలాది మంది భారతీయ నిపుణులపై ప్రభావం పడే వర్క్ పర్మిట్ (ఈఏడీ) రెన్యువల్ విధానంలో

(మిగతా 2లో)

## ప్రతి ఇంటికీ తాగునీరు

- ఆత్మకూరు మండలంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు అందాలి..
- వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశం..
- సమావేశాలకు వచ్చేటప్పుడు సమగ్రమైన వివరాలతో రావాలన్న ఎమ్మెల్యే సునీత..
- మండల అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.



**ఆత్మకూరు, అక్టోబర్ 30 :**

ప్రతి గ్రామానికి తాగునీరు అందించేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురము జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలోని సచివాలయం- 2లో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై చర్చించారు. గ్రామ పంచాయితీలలో నిధుల వివరాలు, వాటిని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశారన్న అంశాలపై చర్చించారు. అన్ని గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే సంకల్పంతో 90కోట్ల నిధులతో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో జరుగుచున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయి సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో ఎక్కడ నీటి సమస్య ఉండకూడదన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరూ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని.. దరఖాస్తు గడువును పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. అలాగే ఇళ్ల నిర్మాణాలకయ్యే మొత్తాన్నికూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరినట్టు వివరించారు. తహసీల్దార్లు హౌసింగ్ లబ్ధిదారులకు ఆన్లైన్ లో పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా వచ్చేలా చూడాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఇప్పటిదాకా నిర్మించిన రోడ్లు, ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్లు, ఇంకా నిర్మించాల్సిన రోడ్ల గురించి వాటికి కావాల్సిన నిధుల గురించి చర్చించారు. ప్రస్తుతం జరుగతున్న పనులు వేగంవంతం చేయాలని చేపట్టాల్సిన పనులకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు పిల్లలకు పౌష్టికారాన్ని సక్రమంగా అందించాలని ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా చూడాలన్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్ కాలువలు మండలంలో ప్రవహిస్తున్నందున రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలతో

(మిగతా 2లో)

# మొంథా నష్టం రూ 5,269కోట్లు



- వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు
- ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం
- సమన్వయంతో పనిచేయడంతో తప్పిన ముప్పు...
- అధికారులతో సమీక్షించిన సిఎం..

**అమరావతి, అక్టోబర్ 30 :**

'మొంథా' తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టంవాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే నష్టం తగ్గిందన్నారు. వ్యవసాయ రంగానికి రూ.829 కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.2,079 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోలేదన్న ఆయన.. 120పశువులు మృత్యువాత పడినట్లు పేర్కొన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువే ఉందన్నారు. తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నష్టం వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని, ఇంటినీ జియోట్యాగింగ్ చేయగలిగాం. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నాం. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు.

(మిగతా 2లో)

## తలుపుల మండలానికి సిఎం

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, కదిరి ఎమ్మెల్యే కందికుంట



**తలుపుల, అక్టోబర్ 30 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీ సత్యసాయి జిల్లా, తలుపుల మండలంలోని పెద్దన్న వారి పల్లి గ్రామానికి రానున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన నేరుగా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు అందజేయడానికి పెద్దన్న వారి పల్లి కి వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

(మిగతా 2లో)

## కొట్టుకొచ్చిన ఇసుక బోటు తప్పిన ముప్పు



**సంగం, అక్టోబర్ 30 :**

మొంథా తుఫాన్ ప్రభావంతో పెన్నా నదిలో ఉధృతంగా పెరిగిన వరద ప్రవాహం నెల్లూరు జిల్లాలోని సంగం బ్యారేజ్‌కు భారీ ప్రమాదం కలిగించే పరిస్థితి ఏర్పడింది. వరదలో కొట్టుకుపోయిన 30 టన్నుల భారీ బోటు బ్యారేజ్ గేట్లకు అడ్డంగా పడటంతో అధికారులు అప్రమత్త మయ్యారు. తక్షణ చర్యలు చేపట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. తుఫాన్ కారణంగా రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు వాగులు, వంకలు పొంగిపొర్లేలా చేశాయి. పెన్నా నదిపై ఉన్న సంగం బ్యారేజ్‌కు లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చింది. అదే సమయంలో భారీ బోటు ప్రవాహంలో కొట్టుకుపోయి బ్యారేజ్ వైపు చేరింది. అది గేట్లను తాకే పరిస్థితి వస్తే బ్యారేజ్‌కు

(మిగతా 2లో)

# రైతన్నల నడ్డి విరిచారు



- తుపానుతో వరి రైతులకు తీవ్ర నష్టం..
- ఈ ప్రభుత్వంలో ఉచిత పంటబీమా లేదు..
- ప్రీమియం కట్టిన రైతన్నలకు మాత్రమే బీమా..
- ఆనాడు మేమే 54.55లక్షల మందికి బీమా కట్టి రూ 7800కోట్లు ఇప్పించాం..
- ఉద్యాన రైతులకూ దగా చేస్తున్న కూటమి..
- పైరు పొట్టదశలో తుపాను దెబ్బ..
- పంట నిలబడటం కష్టమే..
- వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్..

**తాడేపల్లి, అక్టోబర్ 30 :**

తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. మోంథా తుపాను నేపథ్యంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను ప్రభావంపై పార్టీ నేతలతో చర్చించారు."పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది. దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయన్నారు. నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితన్నారు. దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం తుపాన్ ప్రభావం చూపిందన్నారు. ఉన్న సమాచారం ప్రకారం 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి, 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం

(మిగతా 2లో)

# యువత కోసం నైపుణ్యం



(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

## క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేష్

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని... స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరుల్ని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని సీఎంకు వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా... నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ది పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా నైపుణ్యం పోర్టల్ తీర్చిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలని కోరుకుంటున్నారో... ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని సీఎం సూచించారు. అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్ రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్ సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు. విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యాగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ... అలాగా ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పున:శిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

# రైతన్నల నడ్డి విరిచారు

(మొదటి పేజి (తరువాయి)

వాటిల్లింది, 1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పార్టీ పరంగా రైతులకు తోడుగా నిలబడాలి" అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు."మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో గట్టిగా పనిచేసేది. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేదన్నారు. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండేదన్నారు. 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేదన్నారు. ఇవాళ ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉందన్నారు. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మనం అండగా ఉండాలని అన్నారు. ఈ 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయనీ, ఎంతమందికి రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందింది, నష్టపోయిన రైతులను ఎంతమందిని ఆదుకున్నారు చూస్తే.. గుండుసున్నాయే కనిపిస్తుందన్నారు. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇ-క్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదన్నారు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్లో పెట్టారన్నారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామని ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదన్నారు. పొగాకును కొనుగోలు చేస్తామన్నా.. దిక్కూ మొక్కూ లేదన్నారు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు



చేస్తామన్నారు. ఒక్క రైతుకూ మంచి చేయలేదని ఎద్దేవా చేశారు. తర్వాత హెక్టారుకు రూ.50వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదనీ...ఇ-క్రాప్ నీ నీరుగార్చారన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇచ్చే పరిస్థితి అసలే లేదన్నారు. ఇవన్నీ మానవ తప్పిదాలు. మన హయాంలో మనమే ప్రభుత్వం తరఫున ప్రీమియం కట్టి 54.55 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్సూరెన్స్ ఇప్పించగలిగామన్నారు. కాని ఇవాళ పరిస్థితి దారుణంగా ఉందనీ, ఈ ప్రభుత్వం రైతుల నడ్డి విరిచింది" అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు.

# భారతీయులపై మరో దెబ్బ

(మొదటి పేజి (తరువాయి)

కీలక మార్పులు చేశారు. గతంలో బైడెన్ ప్రభుత్వం తీసుకువచ్చిన కీలక వెసులుబాటును రద్దు చేస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకటించింది.గతంలో వర్క్ పర్మిట్ గడువు ముగిసినా రెన్యువల్ దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నంత వరకు.. అమెరికాలోని వలసదారులు 540 రోజుల వరకు తమ ఉద్యోగాన్ని కొనసాగించడానికి ఆటోమేటిక్ పొడిగింపు లభించేది. తాజాగా ట్రంప్ సర్కార్ ఈ విధానానికి ముగింపు పలికింది. ఈ కొత్త నిర్ణయం అక్టోబర్ 30వ తేదీతో అమల్లోకి వచ్చింది. అక్టోబర్ 30, ఆ తర్వాత వర్క్ పర్మిట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఇకపై ఆటోమేటిక్ పొడిగింపు వర్తించదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ తేల్చి చెప్పింది. అమెరికాలో ఉన్న భారతీయ వలసదారులలో (దాదాపు 32 లక్షలు).. చాలా మంది గ్రీన్‌కార్డుల కోసం గత కొన్నేళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ ఎదురు చూపుల్లో ఉన్నవారిలో ముఖ్యంగా.. హెచ్-4 వీసాదారులు(హెచ్-1బీ వీసా హోల్డర్ల భాగస్వాములు)..
ఈఏడీ ఆధారంగా ఉద్యోగాలు చేస్తున్నారు. వీరికి ఈఏడీ రెన్యువల్ ఆలస్య మైతే కొత్త కార్డు చేతికి అందేవరకు ఉద్యోగంలో విరామం తప్పదు.అంతేకాకుండా గ్రీన్‌కార్డు పెండింగ్‌లో ఉన్నవారు కూడా ఈఏడీపై ఆధారపడి పనిచేస్తున్నారు. ఇక చదువు పూర్తి అయిన తర్వాత ఓపీటీ లేదా స్టెమ్ ఎక్స్‌టెన్షన్‌పై ఉన్న ఎఫ్-1 విద్యార్థులు కూడా



దీని ప్రభావానికి గురి కానున్నారు. ఇక యూఎస్‌సీఐఎస్ ప్రాసెసింగ్ ఆలస్యం అయితే.. వీరందరికీ తాత్కాలికంగా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇక ఈఏడీ రెన్యువల్ దరఖాస్తును ఎంత ఆలస్యం చేస్తే.. వలసదారులకు అంత నష్టమని.. ఒక్కోసారి తాత్కాలికంగా పని చేసే అనుమతులను కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అమెరికా అధికారులు హెచ్చరించారు.

# రైతన్నా ..మీకు మేమున్నాం

(మొదటి పేజి (తరువాయి)



బాగా పని చేసిందని కొనియాడారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించారు.కోడూరు మండలం కృష్ణాపురం గ్రామంలో పర్యటించారు. 'మొంథా' తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా ఉన్నారు. అలాగే పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు.

డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# మొంథా నష్టం..రూ 5,269కోట్లు

(మొదటి పేజి (తరువాయి)

ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగినా 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగింది. అధికారులు అందరూ నిబద్ధతతో పని చేశారు. చాలా సంతోషంగా ఉందన్నారు. .ఓ వైపు వర్షం పడుతున్నా.. కూలిన చెట్లను ఎప్పటి కప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారు. గతంలో చెట్లు కూలితే.. తొలగించేందుకు వారం పట్టేది. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు.. ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని చంద్రబాబు తెలిపారు. మొంథా తుపాన్ మనతో దాగుడుమూతలు ఆడి.. సమస్యలు సృష్టించిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అయితే టెక్నాలజీ సాయంతో ఈ తుపాన్ నష్టాన్ని తగ్గించామని ఆయన చెప్పారు. అంతర్వేది వద్ద తీరం దాటడంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుపాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. అంతర్వేది వద్ద తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని చెప్పారు.అయితే కాకినాడలో ఈ తుపాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సీఎం చంద్రబాబు వివరించారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని.. అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు. ఈ తుపాన్ తీరం దాటినా.. తెలంగాణలో వర్షాలు అధికంగా కురిశాయని తెలిపారు. గతంలో బుడమేరు వరదను సైతం ఎదుర్కొన్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.
భారీ వర్షాల కారణంగా ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేశామన్నారు. విపత్తుల సమయంలో అన్నింటినీ సరిచేశామని చెప్పారు. ఇక గ్రామ, వార్డు సచివాలయాలను యాక్టివ్ చేశామన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అధికంగా వర్షాలు పడ్డాయని తెలిపారు. వర్షాల వల్ల వరదలు వచ్చాయని.. పులిచింతల వద్ద భారీగా వరద నీరు వచ్చి చేరిందని వివరించారు. పంట నష్టంపై నివేదిక అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు కోరారు. ఐదు రోజుల్లో పంట నష్టంపై నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తుపాన్ కారణంగా.. వరి, మొక్కజోన్న, పత్తి, అరటి, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు ప్రేరణతోనే శ్రమించాం

**క్షేత్ర స్థాయిలో అధికారులకు దిశా నిర్దేశం చేయడంలో మంత్రి లోకేష్ చొరవ అభినందనీయం**

**అధికారులు, నాయకులు సమిష్టి కృషితో తుఫాను సహాయక చర్యలు చేపట్టారు..**

**వరద బాధితులకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు అభినందనలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




**నెల్లూరు, అక్టోబర్ 30 :**

తుఫాను తీవ్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతర పర్వేక్షణ చేస్తూ అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం వల్లే ఆస్థి , ప్రాణ నష్టాలను నివారించ గలిగామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.ఇందుకూరు పేట మండల కేంద్రంలో మంథా తుఫాను కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార సోదరులకు ఆమె నిత్యావసర సరుకుల కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మత్స్యకార సోదరులకు ప్రభుత్వం తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యంతో పాటు 1 కిలో కందిపప్పు, 1 కేజీ పామాయిల్, కిలో ఉల్లగడ్డలు, కిలో ఎర్రగడ్డలు అందచేసిందనన్నారు. ముంపు ప్రాంత వాసులను పునరావాస కేంద్రాలకు తరలించి అధికారులతో కలిసి సహాయక చర్యలలో పాల్గొన్న టిడిపి, కూటమి పార్టీ నాయకులను ఆమె అభినందించారు. నిత్యం అందుబాటులో వుంటూ పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా కంటికి రెప్పలా కాపాడిన రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖాధికారుల పనితీరును ఆమె ప్రశంసించారు. చంద్రబాబు ప్రేరణతో తుఫాను సహాయక బాధ్యతను తమ భూజాల కెత్తుకొని సహాయక శిబిరాలలో వుంటున్న బాధితులకు భోజనం, చిన్న పిల్లలకు పాలు అందించన నాయకులు, కార్యకర్తలు ముందు ముందు యిదే స్పూర్తితో పని చేయాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీఓ నాగేంద్ర బాబు, జెడ్ పి వైస్ ఛైర్మెన్ శ్రీహరికోట విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వెస్ట్ పాళెం పెద్ద కాపు ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ఈస్ట్ పాళెం పెద్దకాపు శ్రీహరి శ్రీనివాసులు, మత్స్యకార నాయకులు పామంజి నరసింహ, ఊటుకూరు రాజా, ముక్కంటి చంద్ర, కటారి బాబు, అంగేరి మల్లయ్య,ముక్కంటి అంకయ్య, వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు ప్రసాద్, వియ్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తలుపుల మండలానికి సిఎం చంద్రబాబు

(మొదటి పేజి (తరువాయి)



ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడానికి గురువారం సాయంకాలం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్ నాతో పాటు పలువురు అధికారులు పెద్దన్నవారిపల్లి ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సమీపంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేశారు .అలాగే గ్రామంలో ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖాముఖి కార్యక్రమం ఉంటుందని తెలిపారు . మారుమూల ప్రాంతమైన పెద్దన్న వారి పల్లి గ్రామానికి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తుండడంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. అలాగే ముఖ్యమంత్రి తమ గ్రామానికి వస్తున్నారని తెలుసుకున్న గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఇంటికీ తాగునీరు

(మొదటి పేజి (తరువాయి)

పాటు ఇతర పంటలను సాగుచేస్తున్నారన్నారు. వారికి సకాలంలో విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసి మెరుగైన విద్యుత్తును అందించాలన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సబ్సిడీలు రైతులకు) ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారుమండలంలో సుమారు 18వేల ఎకరాల్లో వాణిజ్య ఇతర పంటలు సాగు చేస్తున్నారని ఇందులో బొప్పాయి పంట ఎక్కువగా వైరస్ బారిన పడుతోందన్నారు. దీనిపై రైతులకు శాస్త్రవేత్తలు, అధికారులు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. హంద్రీనీవా, పీఏబీఆర్ కాలువల పరిధిలో ఆత్మకూరు మండలంలోని చెరువులతో పాటు లింక్ కాలువల ద్వారా అనంతపురం రూరల్ మండలంలోని చెరువులకు కూడా సాగునీరు ఇస్తున్నామని వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు మీరు ఇచ్చేందుకు నివేదికలు తయారు చేసినట్లు చెప్పారు. కొందరు అధికారులు సరైన వివరాలతో సమావేశానికి రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

# బోటు...తప్పిన ముప్పు

(మొదటి పేజి (తరువాయి)



బ్యారేజ్‌కు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో అధికారులు వేగంగా చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల సంఘటనా స్థలానికి చేరుకుని పర్యవేక్షణ చేపట్టారు. వారి ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ సిబ్బంది, పోలీసు విభాగం, వ్యవసాయ శాఖ అధికారులు సమిష్టిగా పని చేశారు. దాదాపు 100 మంది సిబ్బంది సహకారంతో ఆ బోటును విజయవంతంగా వెలికితీశారు. మొత్తం 3.85 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి ఆధారమైన సంగం బ్యారేజ్ ప్రమాదం నుంచి బయటపడడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. జిల్లా యంత్రాంగం సమయోచితంగా స్పందించిందని సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హోం మంత్రి వంగలపూడి అనిత కూడా అధికారులను అభినందిస్తూ, ఆ బోటు అలాగే కిందకు వెళ్లి ఉంటే బ్యారేజ్ గేట్లను ఢీకొని భారీ నష్టం జరిగేదేనని పేర్కొన్నారు. అధికారుల ప్రకారం, బిరపేరు, బోగ్గేరు వాగుల్లో అకస్మాత్తుగా నీటి మట్టం పెరగడంతో బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు సంగం బ్యారేజ్ వద్ద నీరు 11 అడుగులకు చేరుకుంది. ఈ వరద వేగం కారణంగా వంతెన రైలింగ్‌కు కట్టిన మూడు బోట్ల తాళ్లు తెగిపోయాయి. వాటిలో ఒకటి ఇసుక తిన్నెల్లో చిక్కుకోగా, మరోటి కనిగిరి రిజర్వాయర్ వైపుకు వెళ్లింది. మూడో బోటు మాత్రం బ్యారేజ్‌కు కేవలం 400 మీటర్ల దూరంలో నిలిచిపోవడంతో వెంటనే చర్యలు తీసుకుని రక్షించారు. అధికారుల చాకచక్యంతో నెల్లూరు సంగం బ్యారేజ్ పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకుందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. చాకచక్యంగా వ్యవహరించి పెద్ద ముప్పునుంచి కాపాడారని అధికార యంత్రాంగానికి దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభినందించారు.

# 20 మంది పిల్లల నిర్బంధం

**ముంబై, అక్టోబర్ 30 :**

ఒక వ్యక్తి సుమారు 20 మంది పిల్లలను స్టూడియోలో నిర్బంధించాడు. తన డిమాండ్ల కోసం కొందరితో మాట్లాడాలంటూ వీడియో రిలీజ్ చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఆ వ్యక్తి మరణించాడు. ముంబైలో ఈ సంఘటన జరిగింది. పోవై ప్రాంతంలోని ఆర్ఏ స్టూడియోలో యాక్టింగ్ క్లాసులు జరుగుతుంటాయి.రోహిత్ ఆర్య అనే వ్యక్తి ఆ స్టూడియోలో పని చేస్తున్నాడు. అతడికి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నది. గత నాలుగు రోజులుగా రోహిత్ ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. దీంతో గురువారం ఉదయం సుమారు వంద మంది పిల్లలు ఆడిషన్ల కోసం ఆ స్టూడియోకు వచ్చారు. అయితే 80 మంది పిల్లలను అతడు బయటకు వెళ్లనిచ్చాడు. సుమారు 20 మంది పిల్లలను స్టూడియో లోపల ఉంచి నిర్బంధించాడు. దీంతో తమను కాపాడాలంటూ వారు హాహాకారాలు చేశారు. మరోవైపు రోహిత్ ఆర్య ఆ తర్వాత ఒక వీడియో క్లిప్ విడుదల చేశాడు. కొంత మంది వ్యక్తులతో మాట్లాడటం కోసమే పిల్లలను బందీలుగా ఉంచినట్లు తెలిపాడు. తనకు పెద్దగా ఆర్థిక డిమాండ్లు లేవని చెప్పాడు. తన డిమాండ్లు నైతికమైనవని అన్నాడు. పోలీసులు, అధికారులు దూకుడుగా వ్యవహరించవద్దని, తనను రెచ్చగొట్టవద్దని హెచ్చరించాడు. తన డిమాండ్లు నెరవేర్చకపోతే ఆ ప్రాంగణానికి నిప్పు పెడతానని, తనతో పాటు పిల్లలకు హాని జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. కాగా, పిల్లల కిడ్నాప్, నిర్బంధం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్టూడియో ముందు గుమిగూడారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. పిల్లలను కిడ్నాప్ చేసి నిర్బంధించిన రోహిత్ ఆర్యతో మాట్లాడారు. మరోవైపు పిల్లలందరినీ రక్షించి వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అతడు ఎందుకు ఇలా చేశాడు అన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వ్యక్తి మానసికంగా అస్థిరంగా ఉన్నట్లు వెల్లడించారు. అయితే పోలీస్ కాల్పుల్లో గాయపడిన అతడ్ని హాస్పిటల్‌కు తరలించగా మరణించాడు. ఈ సంఘటన ముంబైలో కలకలం రేపింది.

# 100 వసంతాల ప్రవాహం సంఘ గంగ

## తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్. రాయలసీమ రాజకీయ రుషి, మాజీ ఎమ్మెల్సీ డి.సూర్యప్రకాశ రెడ్డి పుస్తకాల ఆవిష్కరణ.. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ..

**ఆత్మకూరు(అనంతపురం), అక్టోబర్ 30 :**

100 వసంతాల ప్రవాహం సంఘ గంగ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. ఎందరో ఋషులు మునులు తాపసులు ఈ కార్యాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అనంతపురం జి ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, గోపాల్ రావు ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్, రాయలసీమ రాజకీయ రుషి, మాజీ ఎమ్మెల్సీ డి.సూర్యప్రకాశ రెడ్డి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరార్చన భావనతో ఆదర్శవంతమైన జీవితం గడపాలని, అందుకు దేవిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి ఒక నిదర్శనం అన్నారు. సూర్య ప్రకాశ్‌రెడ్డిని రాయలసీమ గాంధీగా పిలుచుకుంటారన్నారు.. తన తండ్రి పీవీ చలపతిరావుతో డీఎస్పీ రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉండేదన్నారు. తన తండ్రి రెండుసార్లు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి డీఎస్పీ రెడ్డి సహకారం ఉందన్నారు. ఎన్టీఆర్ శాసనమండలి రద్దు చేశారని, శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని దర్శించకపోవడంపై ఎన్టీఆర్‌ను నిలదీశారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రెండో మారు ముఖ్యమంత్రి అయ్యాక డీఎస్పీ రెడ్డి సూచనను పరిగణలోకి తీసుకొని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారన్నారు. డీఎస్పీ రెడ్డి మొత్తం మూడు మార్లు ఎమ్మెల్సీగా గెలిచారని, అందులో ఎమర్జెన్సీ తర్వాత జైలులో ఉండి ఎమ్మెల్సీ అయ్యారన్నారు. రాయలసీమ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని పార్టీలు డీఎస్పీ రెడ్డి ఎమ్మెల్సీ కావడానికి సహకరించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్ కె అద్వానీ లాంటి వారిని ఒప్పించి నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి కావడానికి తనవంతు ప్రయత్నం చేశారన్నారు. తదనంతర కాలంలో కాంగ్రెస్‌తో చేతులు కలిపి జనతా పార్టీ విచ్ఛిన్నానికి నీలం సంజీవరెడ్డి కారకులయ్యారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో అనంతపురం జిల్లాలోనే అత్యధిక సత్యాగ్రహాలు జరిగాయన్నారు. కలియుగం బద్ధకంతో కూడిందని, త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు తాను నిలబడి ధర్మాన్ని నిలబెట్టాడన్నారు. డీఎస్పీ రెడ్డి అనంతపురం జిల్లాలో సంఘ విస్తృతి కోసం బాగా కృషి చేశారని, ఒక స్వయంసేవక్ రాజకీయాలలోకి వస్తే ఎంతటి ఆదర్శవంతంగా ఉండాలో చేసి చూపించారన్నారు. అందుకే అలాంటి వ్యక్తిని వరుసగా మూడుసార్లు ఎమ్మెల్సీ పదవి వరించిందని కొనియాడారు. విశాఖపట్నంలో వేదుల సత్యనారాయణ మూర్తి సంజయ్ గాంధీకి వ్యతిరేకంగా నినదించారని ఆ తర్వాత 19 నెలలు జైలు జీవితం గడిపారని, వేదుల సత్యనారాయణ మూర్తి వైద్య వృత్తిలో ఉచితంగా రోగులకు సేవలు అందించారన్నారు. స్వయంసేవకుడైన ప్రతి వ్యక్తి సమాజాన్ని గురించే ఆలోచిస్తాడని స్వార్థ బుద్ధితో వ్యవహరించడని పేర్కొన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ జి మాట్లాడుతూ డాక్టర్ హెడ్గేవార్ 1925లో హిందూ ఐక్యత కోసం స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం 100 ఏళ్ళు పూర్తి చేసుకుని, నేడు విశ్వవ్యాప్తమైందన్నారు. ఒకనాడు క్షేత్ర సంఘచాలక్‌గా ఉన్న చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి ఆదర్శవంతమైన జీవితాన్ని వివరించారు. స్వయంసేవక్ జీవితంలో చివరి దశలో ఉన్న దేశభక్తి మరచిపోడు అనే ఉదంతాన్ని చిలుకూరి వారు ఒక చక్కటి ఉదాహరణ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది ప్రచారకులు సంఘానికి ఉన్నారని, లక్షలాదిమంది గృహస్తు కార్యకర్తలతో సంఘం బలపడిందన్నారు. అనంతపురం నగరంలో డిఎస్పి రెడ్డి ఒక అజాతశత్రువు అని అందుకే ఆయనను అన్ని పార్టీల వారు అభిమానించే వారన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి పార్టీ వేరైనా డీఎస్పీ రెడ్డిని తన గురువుగా చెప్పుకునే వారన్నారు. దేశవ్యాప్తంగా సంఘంలో 1,60,000 ప్రాజెక్టులు నడుస్తున్నాయని, అన్ని దేశభక్తితో కూడి సేవాభావంతో పనిచేస్తాయన్నారు. ఆంగ్లేయులు సంఘాన్ని నిషేధించాలని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ పయనించిందన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

సంఘం దేశసేవను మానలేదన్నారు.

డాక్టర్ వడ్డి విజయ సారథి మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి వచ్చిన స్వయంసేవకులు మన రాష్ట్రంలో సంఘ శాఖలు ప్రారంభించారని, దత్తోపంత్ బంధిస్టే, గోపాల్ రావు ఠాకూర్ వంటి ప్రముఖులు తెలుగు ప్రాంతాలలో సంఘ వ్యాప్తికి కృషి చేశారన్నారు. విఎల్ దేశ్ ముఖ్ విజయవాడ పరిసర ప్రాంతాలలో, నరసింహం, ఎండి వై రామమూర్తి వంటి వారు సంఘ శాఖల వ్యాప్తికి కృషి చేశారన్నారు. విజయ సారథి డీఎస్పీ రెడ్డితో కలిసి నాలుగు నెలలు ఎమర్జెన్సీ సమయంలో ఒకే జైలులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెడ్డి కోడలు లక్ష్మీదేవి, గోపాల్ రావు, ఠాకూర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు సత్యమూర్తి, అనంతపురం విభాగ్ సంఘచాలక్ హిమకర్ జీ ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ జేష్ట కార్యకర్తలు, భాజపా కార్యకర్తలు, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ముఖ్యవక్త యుగంధర్, డాక్టర్ వడ్డీ విజయ సారథి. పాల్గొన్న వారు


గోవులకు ఆహారం అందిస్తున్న నిచ్చెనమెట్ల రాధాకృష్ణ

## గోశాల నిర్వహణకు నగదు వితరణ

**తాడిపత్రి, అక్టోబర్ 30:**

స్థానిక కడప రోడ్ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గోశాల నిర్వహణ కోసం గురువారం విజయమణి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల నగదు వితరణ గావించారు. ఈసందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ తన కుమారుడు నిచ్చెనమెట్ల విష్ణురంజన్ జన్మదినాన్ని పునస్కరించుకొని విజయమణి సేవా పౌండేషన్ అధ్వర్యంలో గోశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం అర్చకులు హుస్సేన్ రెడ్డికి 10వేల రూపాయలు అందజేశామని తెలిపారు. గోవుల సంరక్షణ కోసం హిందూ సోదరులందరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.


శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న దేవాదాయ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న దేవాదాయ డిప్యూటీ కమిషనర్

**తాడిపత్రి, అక్టోబర్ 30:**

చారిత్రాత్మక దేవాలయం, దక్షిణ కాశీగా భక్తులచే కొనియాడబడుతున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని గురువారం దేవాదాయ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ దర్శించుకున్నారు. ఈసందర్భంగా పూర్ణ కుంభంతో, వేద మంత్రోచ్చారణల నడుమ అర్చకులు, చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు దేవాదాయ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ కు స్వాగతం పలికారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు గావించిన అనంతరం వేద ఆశీర్వచనంచేసి, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీకమాసంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో భక్తుల సౌక్యరాలపై దేవాదాయ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ ఆరాతీశారు. భక్తులకు ఇబ్బందులు పడకుండా చూడాలని ఈఓ రామాంజనేయులు, చైర్మన్ చంద్ర మోహన్‌కు సూచనలు ఇచ్చారు.

## ఆడిట్ పేర ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోండి

### బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 30:**

దేశ వ్యాప్తంగా జీఎస్టీ అమలవుతున్నప్పటి నుంచి ఆడిట్ పేరుతో వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతున్నట అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎం మాధవ్‌కు అంకాల్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి సింగరి లక్ష్మీనారాయణ, అనంతపురం జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కొల్లూరు శేష ఫణి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ మెంబర్ శేషానంద రెడ్డి, మండల కార్యదర్శి పేరం సూర్యనారాయణ రెడ్డిలు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించారు . ఈసందర్భంగా జంగంరెడ్డి అంకల్ రెడ్డి మాట్లాడుతూ జిఎస్టిలో అధికారులతో సంబంధం లేకుండా ఆడిట్ జరిగే విధాన వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ స్పందించి ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోయి, తగిన పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంకాల్‌రెడ్డి

## భారత రాజ్యాంగం అంశంపై ప్రతిభ చూపిన విద్యార్థి

### మాక్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రతినిధిగా నాగ మల్లికార్జున..

**తాడిపత్రి, అక్టోబర్ 30:**

స్థానిక టైలర్స్ కాలనీ లోని శ్రీ ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకలు, తాడిపత్రి నియోజకవర్గ స్థాయిలో భారత రాజ్యాంగం అంశంపై ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏంఈఓ నాగరాజు మాట్లాడుతూ ఈ పోటీల్లో శ్రీ ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి నాగ మల్లికార్జున ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడని తెలిపారు. ఈ పోటీలలో తాడిపత్రి నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుండి 12మంది విద్యార్థులు పోటీలో పాల్గొనడం జరిగిందన్నారు. నవంబర్ 26న అమరావతిలో జరుగు మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా పాల్గొనే అవకాశం నాగ మల్లికార్జునకు లభించిందన్నారు. విజేత నాగ మల్లికార్జునకు మండల విద్యాశాఖ అధికారులు, నియోజకవర్గ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు , అభినందనలు తెలిపారు.


నాగమల్లికార్జునతో ఏంఈఓ, ఉపాధ్యాయ బృందం

## విత్తన పప్పు సెనగ కోసం రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా..



**యాడికి, అక్టోబర్ 30 :**

యాడికి మండల పరిధిలోని గ్రామ రైతులు విత్తన పప్పు సెనగ కోసం శుక్రవారం నుండి అన్ని రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని గురువారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ప్రకటనలో తెలిపారు . శుక్రవారం నుండి రైతుల రిజిస్ట్రేషన్ సేవల ప్రక్రియ ప్రారంభమవుతుందని వారు తెలిపారు . ఒక క్వింటాల్ పప్పు సెనగ పూర్తి ధర రూ.7800/ రాయితీ రూ.1950,రైతు వాటా రూ.5850. రైతులు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకునేందుకు తప్పనిసరిగా చరవాణి ( సెల్ నంబర్, సెల్ ) ఆధార్ కారుదు తప్పకుండా తమతోపాటు తీసుకురావాల్సిందిగా కోరారు. మండలానికి 600 క్వింటాలు విత్తన పప్పు సెనగ ప్రభుత్వం కేటాయించి , మంజూరు చేసినట్లు ఆయన అన్నారు రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా సూచించారు.

## ఓబులాపురం మైనింగ్ సరిహద్దుల సమస్యకు ముగింపు పలికేరా..

### నేటి నుంచి రీ సర్వే ప్రారంభం..

**డి హిరేహాల్ అక్టోబర్ 30**

వివాదాస్పద ప్రాంతమైన ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో ఇరురాష్ట్రాల సరిహద్దుల బౌండరీలు అలాగే మైనింగ్ లీజుల సరిహద్దుల బౌండరీలు సర్వే సమస్య పరిష్కార ముగింపుకు వచ్చే అవకాశం కనబడుతోంది. ఏళ్ల తరబడి నుండి వివాదాస్పదంగా ఉన్న ఓబులాపురం మైనింగ్ సరిహద్దుల సర్వే సమస్య అలాగే ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల సమస్య పరిష్కారం చూపడానికి కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో చేపడుతున్న రీ సర్వే సమస్య వివాదానికి తెర పడవచ్చునని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఓఎంసీ వివాదం రెండు నెలల లోపు సర్వే పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తూ ఒక ప్రత్యేక టీమును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రీ సర్వే బృందం చైర్మన్ సుదాన్షు దుల్వాయి ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో రీ సర్వే జరుగుతుంది. కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుల సర్వే మైనింగ్ లీజుల సరిహద్దుల సర్వే గ్రామ రెవిన్యూల సరిహద్దుల సర్వే చేపట్టినట్లు తెలిసింది. జిపిఎస్ ఆధారంగా రాష్ట్ర సరిహద్దుల బౌండరీలు మైనింగ్ లీజుల బౌండరీలు గ్రామ రెవెన్యూ సరిహద్దుల బౌండరీలు సర్వే నిర్వహిస్తున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రీస్ సర్వే బృందంలో నియమించిన సర్వే ఆఫ్ ఇండియా బృందం అటవీ పర్యావరణ శాఖలు భూగర్భ ఘనుల శాఖలు సంబంధించిన అధికారులు ఈ సర్వే బృందంలో సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే. రెండు నెలల లోపు రీసర్వే పూర్తి చేసిన రిపోర్టును సుప్రీంకోర్టుకు సెంట్రల్ ఎం పవర్ కమిటీ అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇదివరకే 2010 లో 2023 సంవత్సరంలో సర్వే బృందం సర్వే చేసిన ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఒప్పుకోకపోవడంతో మళ్లీ మూడవసారి రీ సర్వేకు సుప్రీంకోర్టు ఆదేశించింది. ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్ రెడ్డి తన లీజు పరిధి దాటి అక్రమంగా మైనింగ్ తోముకున్నాడని అలాగే ఈ అక్రమ తవ్వకాల విషయంలో ఆంధ్ర కర్ణాటక సరిహద్దుల బౌండరీల ధ్వంసం చేయడం మైనింగ్ లీజుల బౌండరీలు ధ్వంసం చేయడం అటవీ సరిహద్దుల బౌండరీలు కూడా ధ్వంసం చేయడం వంటి అక్రమాలకు గాలి జనార్ధన్ రెడ్డి పాల్పడ్డాడని కర్ణాటక చెందిన హిరేమట్ అనే స్వచ్ఛంద సంస్థ ఫిర్యాదు చేయడం దీనికి తోడు ప్రజలు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తూ గాలి జనార్దన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి అక్రమంగా దోచుకున్న కోట్లాది రూపాయలను తిరిగి రాబట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేసిన విషయం తెలిసిందే.


ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో స్టేట్ బౌండరీలు మైనింగ్ లీజ్ బౌండరీలు గుర్తిస్తున్న ఫారెస్ట్ సర్వే అధికారుల బృందం


ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో స్టేట్ బౌండరీలు మైనింగ్ లీజ్ బౌండరీలు గుర్తిస్తున్న ఫారెస్ట్ సర్వే అధికారుల బృందం

## కాలేజీ విద్యార్థుల ర్యాలీ

**పెద్దపప్పూరు, అక్టోబర్ 30:**

పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేంద్రప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు జవానుల సేవలు గుర్చి స్టూడెంట్ లకు వివరించారు. పోలీసు శాఖకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న నిర్భయంగా తమ దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు చేపడతామని ఎస్సై నాగేంద్ర ప్రసాద్ అన్నారు. విద్యాపరంగా ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మీ విద్యాభివృద్ధి కోసం మీ సందేహాలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం కోసం కృషి చేస్తామని పెదపప్పు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


పెద్దపప్పూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

# పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించాలి

### సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ.. విజ్ఞానానికి దగ్గరగా ఉండాలి ఆత్మకూరు కేజీబీవీలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.. ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు, అక్టోబర్ 30:**

పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని విద్యార్థినులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆమె కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. 18.50లక్షల ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన ల్యాబ్ ను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి ప్రారంభించారు. శిలాఫలకం ఆవిష్కరించిన తర్వాత ల్యాబ్ లో పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత కంప్యూటర్లను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ప్రసంశించారు. రూ.1.25 కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో నిర్మిస్తున్న అదనపు భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత అనేక మార్పులు వచ్చాయన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే టెక్నాలజీ పై అవగాహన పెంపొందించే విధంగా అనేక మార్పులు చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ విద్య కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని.. ఉపాధ్యాయులు సూచించే విజ్ఞానం వైపు అడుగులు వేయాలని, టెక్నాలజీకి దగ్గరగా ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.


ఆత్మకూరు కేజీబీవీలో కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత


ఆత్మకూరు కేజీబీవీ విద్యార్థినులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

## విశేష అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, అక్టోబర్ 30:**

కార్తీక మాసం ఉత్సవాలలో భాగంగా 9వ రోజు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామున అభిషేకాల అనంతరం ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనభాగ్యం భక్తులకు కలిగింది.




గ్రామసభలో మాట్లాడుతున్న సిఐ శ్యాంరావు

## బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన

*సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామసభ..*

**ముదిగుబ్బ, అక్టోబర్ 30:**
సివిల్ రైట్స్ డే సందర్భంగా గురువారం ముదిగుబ్బ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్యామరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోగల రామస్వామితాండ గ్రామంలో అవగాహన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్యామరావు మాట్లాడుతూ... ప్రజలందరూ తమ ప్రజాస్వామ్య హక్కులు, కర్తవ్యాలు తెలుసుకోవాలని, గ్రామస్థులు చట్టపరమైన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, బాల్య వివాహాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు, మోసపూరిత ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరికీ తెలుపకూడదని హెచ్చరించారు. సమాజ అభివృద్ధిలో స్త్రీ–పురుష సమానత్వం, విద్య ప్రాధాన్యం, నేర రహిత గ్రామాల నిర్మాణం ప్రధాన పాత్ర వహిస్తాయని సిఐ తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువత, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుళ్లు సురేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న ఎంఈఓ -2 వెంకటరమణ నాయక్

## ఆధార్ కేంద్రం తనిఖీ

*ఎంఈఓ -2 వెంకటరమణ నాయక్ ..*

**అమరాపురం, అక్టోబర్ 29:**
మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంఈఓ -2 వెంకటరమణ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 7 సంవత్సరాలు మరియు 10 వ తరగతి విద్యార్థుల అప్డేట్ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిప్పేస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు కృష్ణ దేవరాయలు విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

*యూనిట్ ఇంచార్జ్ హేమంత్ రాయల్స్*

**రోళ్ల, అక్టోబర్ 30 :**
మడకశిర పట్టణంలోని శంకరప్ప బావి రోడ్ సర్కిల్ లో ఆరాధ్య దైవంగా భావించే శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహ ఆవిష్కరణలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12:00 గంటలకు భూమి పూజ నిర్వహిస్తునట్లు యూనిట్ ఇంచార్జ్ హేమంత్ రాయల్స్ తెలిపారు.ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా జరిగే భూమి పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని హేమంత్ కోరారు.



## కాకి ఆదర్శ ప్రాథమిక పాఠశాల తనిఖీ

*మండల విద్యాశాఖాధికారి శ్రీధర్ ..*

**రోళ్ల, అక్టోబర్ 30 :**
మండలంలోని కాకి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాశాఖాధికారి శ్రీధర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే రాగి జావ, ఎఫ్ ఎ -2 పరీక్ష పుస్తకాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరును పరిధిలించారు.గణితంలో చతుర్విధ ప్రక్రియలు, తెలుగులో చదవడం రాయడం విద్యార్థులకు రావాలని తెలియజేశారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రత్యేక తనిఖీలు త్వరలో ఉంటాయని తెలియజేశారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్
రాగి జావను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

# భగవద్గీతను అవమానపరచలేదు

**వైసీపీ అసత్య ప్రచారం నమ్మద్దు ..**
**నేను దళిత హిందువుడిని..**
**మనోభావాలు దెబ్బతిని ఉంటే**
**ఒక హిందూ సోదరుడిగా క్షమాపణలు..**
**ఎమ్మెల్యే ఎంఎస్ రాజు..**



**రోళ్ల, అక్టోబర్ 30 :**
తాను భగవద్గీతని అవమానపరిచినట్లు వైసీపీ, అనుకూల సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాలను ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ఖండించారు. తాను హిందువునని, రాజ్యాంగం వల్లే దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఎంఎస్ రాజు అన్నారు.. ఈ మేరకు ఆయన ఒక వీడియా విడుదల చేశారు. "గత రెండు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుకూల సోషల్ మీడియా, మరికొన్ని యూటూబ్ చానల్స్‌లో తాను భగవద్గీతని అవమాన, అగౌరవ పరిచినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తాను ఎక్కడా భగవద్గీతను గాని, ఇతర మత గ్రంథాలను కించపరిచినట్లు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేవలం డా.బిఆర్ అంబేద్కర్ గొప్పతనం, భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం మాత్రమే చేశానన్నారు. భగవద్గీత, ఖురాన్ వంటి మహా గ్రంథాల వల్ల దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని, అయితే రాజ్యాంగం వల్లే దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయి అని మాత్రమే తెలియజేశానన్నారు. అంతేతప్ప ఎక్కడా భగవద్గీతను అవమానపరిచే వ్యాఖ్యలు చేయలేదన్నారు. హిందూ సమాజాన్ని కించపరిచే వ్యాఖ్యలు తాను చేయలేదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు హర్షిస్తున్న నేపథ్యంలో వాటిని డైవర్ట్ చేసేందుకు వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న కుట్రలో భాగంగా తాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. తాను హిందూవునని, దళితుడినని, ముఖ్యమంత్రి తనకు టిటిడి పాలకమండలి సభ్యుడిగా అవకాశం ఇచ్చారన్నారు. నియోజికవర్గంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలని ఎనిమిది నెలల క్రితమే లేఖ రాశానన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో 5000 దేవాళయాలు నిర్మించాలని టిటిడిని ఆదేశిస్తే ఎక్కువ శాతం గుడులు దళితవాడల్లోనే నిర్మించాలని టిటిడి బోర్డుకి విజ్ఞప్తి చేశానన్నారు. కానీ కొన్ని వైసీపీ సోషల్ మీడియా బ్యాచ్ పనిగట్టుకొని తాను క్రైస్తవుడిని అని అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తాను వైసీపీ నాయకులు సవాల్ విసురుతున్నానని తాను పుట్టిన ఊరికి వెళ్ళి తమ కుటుంబం గురించి పూర్తిగా విచారణ చేసుకోవచ్చు అన్నారు. తాను హిందువుడిని, వేంకటేశ్వర స్వామి భక్తుడిని అన్నారు. మీ కరుణాకర్ రెడ్డిలాగా ఇంట్లో ఒక మతాన్ని ఆచరిస్తూ పదవుల కోసం బయట హిందువుడిలా డ్రామాలు ఆడేట వ్యక్తిని కాను. అన్నారు. దయచేసి వైసీపీ చేస్తున్న కుట్రలో భాగస్వామ్యం కావొద్దని నా హిందూ సమాజాన్ని కోరుతున్నానన్నారు. భగవద్గీతను కించపరిచానని మీ మనోభావాలు దెబ్బతిని ఉంటే ఒక హిందూ సోదరుడిగా ప్రజల నుంచి క్షమాపణలు కోరుతున్నానన్నారు.

# రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ

**సొసైటీలో అన్ని రకాల ఎరువులు లభ్యం ..**

**అగళి, అక్టోబర్ 30 :**
మండలంలోని రైతులకు సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి సబ్సిడీ యూరియా పంపిణీ చేసినట్లు జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, డైరెక్టర్ శివప్ప, మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, తెదేపా మండల కన్వీనర్ డి.తిప్పేస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ శివప్ప, మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్ప కెంచయాదవ్,


పూజలు నిర్వహిస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎం ఆర్ శివరాములు



యూరియా పంపిణీ చేస్తున్న నాయకులు అధికారులు

శివరాములు చేతులు మీదుగా రైతులకు యూరియా పంపిణి చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి 280 యూరియా బస్తాలు వచ్చినట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.1940 సబ్సిడీ పోను 280 రూపాయలకే రైతులకు ఎరువులు పంపిణీ చేస్తుందన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ సీఈవో బోజన్న, నాయకులు మండల ప్రదాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, ఎంపిపి రేణుకకామరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్,వైస్ ఎంపిపి గాయిత్రి హేమంతరాజు,సర్పంచులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసీలు,టిడిపి కార్యకర్తలు,సింగల్ విండో సొసైటి సిబ్బంది మనోజ్, మధు,నరసింహమూర్తి, చిట్టి,రైతులు, పాల్గొన్నారు.

# ముమ్మరంగా హంద్రీనీవా కాలువ గండి పూడ్చే పనులు

**తలుపుల, అక్టోబర్ 30:**
తలుపుల మండలం కొండారెడ్డి చెరువు సమీపంలో హంద్రీనీవా కాలువ పడిన గండి పూ డ్చే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశానుసారం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బి రామకృష్ణారెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఈ కార్యక్రమం చేపట్టారు. కొండారెడ్డి చెరువు ను హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలతో నింపేందుకు ఏర్పాటు చేసిన తూము వద్ద గండి పడి భారీగా కాలువ కోతకు గురైంది కొండారెడ్డి చెరువు తో పాటు పెద్దన్న వారి పల్లి కొత్తచెరువు సైతం నిండి మరవ పా రు తున్నాయి. దీంతో కాలువకు పడిన గండిని పూడ్చి కాలువల ద్వారా నీటిని పులి గుండ్లపల్లి చెరువు కు మళ్లించేందుకు పులి గుండ్ల పల్లి ,నూతన కాలువ ,ఓబులరెడ్డి పల్లి గ్రామ రైతులు చేపట్టారు .గండి పడిన ప్రాంతంలో భారీగా ఇసుక మూ టల ను అడ్డుగా అమర్చి కాలువకు పడిన గండి టిప్ప ర్ల తో మట్టిని


హంద్రీ నీవా కాలువకు గండి పడిన ప్రాంతం

తోలి నీటిని కాలువలలో వెళ్లే లాగా చేసేందుకు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం గండి పడిన ప్రాంతంలో ఇసుక బస్తాలు అమర్చే పనీ చకచక జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాజ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఇసుకను బస్తాలలో నింపుతున్న రైతులు

# జిల్లా స్థాయి యోగా పోటీలకు కార్తికేయ ఎంపిక

**దొరిగల్లు హైస్కూల్ విద్యార్థి ప్రతిభకు ప్రశంసలు ..**

**ముదిగుబ్బ, అక్టోబర్ 30:**
ముదిగుబ్బ మండలం దొరిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.కార్తికేయ యోగా విభాగంలో విశేష ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు. బత్తలపల్లి ఆర్డిటి ప్రాంగణంలో జరిగిన డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) పోటీలలో కార్తికేయ తన నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నాడు. అతని ప్రదర్శనతో స్ఫూర్తి


కార్తికేయను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం



పొందిన అధికారులు అతన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. జిల్లా స్థాయిలో పోటీ హక్కు సంపాదించిన ఎనిమిదో తరగతి విద్యార్థి కార్తికేయను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.లక్ష్మీనారాయణ, శారీరక విద్యా ఉపాధ్యాయులు జగదీష్ అభినందించారు.
విద్యార్థి డివిజన్ స్థాయిలో మెడల్ సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ చారి, గోపాల్, పొన్నూరు నారపరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, విరూపాక్షి, బాబు, చంద్రకళ, ఖాదర్ భాషా, శ్రీలక్ష్మి, కుళ్లాయప్ప తదితరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం మాట్లాడుతూ... "దొరిగల్లు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఏర్పాటుకు 2023–24 విద్యాసంవత్సరంలోనే అనుమతి లభించింది. తొలి బ్యాచ్ నుంచే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణం. ఇకపైన కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో మా పాఠశాల విద్యార్థులు రాణించాలి" అని ఆకాంక్షించారు. పాఠశాల కమిటీ సభ్యులు కూడా కార్తికేయను అభినందిస్తూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి పాఠశాల ఉపాధ్యాయులు చదువులోనే కాక వివిధ రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

## రైతులకు రాయితీ జిప్సం పంపిణీ

*ఏఓ నాగరాజు..*

**అగళి, అక్టోబర్ 30 :**
అగళి మండలంలో రైతులకు రాయతీ ద్వారా గురువారం వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద మండల నాయకుల చేతుల మీదుగా జిప్సం పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏవో నాగరాజు మాట్లాడుతూ అగళి, ఇనగలూరు రైతు సేవా కేంద్రాలలో 10 టన్నుల చొప్పున మొత్తం 20 టన్నుల జిప్సం అందుబాటులో ఉందని, జిప్సంలో కాల్షియం, గంధకం అధికంగా ఉంటుందని వీటిని వాడడం ద్వారా నేలలో ఉన్న స్థూల పోషకాలు అయినా నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలు అయిన ఐరన్,జింక్ మిగతా పోషకాలు పంటలకు అవసరం మేరకు లభ్యమయ్యే విధంగా జిప్సం చేస్తుందని, జిప్సంలో కాల్షియం, గంధకం అధికంగా ఉండడం ద్వారా ముఖ్యంగా వేరుశనగ పంటకు పూత


రైతులకు జిప్సం, యూరియా పంపిణీ చేస్తున్న నాయకులు

దశ సమయంలో ఎకరాకు 200 కేజీలు వేసినట్లయితే నేల మెత్తగా మారి చాలా బాగా ఉపయోగపడి ఊడలు ఎక్కువగా దిగి,కాయ నాణ్యత, నూనె శాతం పెరిగి,పంట దిగుబడి పెరుగుతుందని మిగతా పంటలలో కూడా నేలను మెత్తగా చేయడం ద్వారా నీటిని పట్టుకుని సామర్థ్యంపెరుగుతుందని తద్వారా మిగతా రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు కూడా పంటలకు అవసరమైన మోతాదులో అందుతాయని తద్వారా పంట దిగుబడి పెరుగుతుందని కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కావాల్సిన రైతులు వాళ్ళ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు తీసుకుని అవసరం మేరకు మాత్రమే తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాయితీ పోను 50 కేజీల బస్తా 200 రూపాయలు ఇచ్చి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జెడ్పి హెచ్ ఎస్ విద్యార్థులు

**నల్లచెరువు, అక్టోబర్ 29:**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్–17, అండర్–14 విభాగాల్లో చెస్, షటిల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. డివిజన్ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షటిల్‌లో యశ్వంత్, కార్తీక్, గౌస్ ఎంపికయ్యారు. చెస్‌లో కులశేఖర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పిఈటి మండల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కృషి పట్టుదలతో డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక అవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది పాఠశాల పేరు ప్రతిష్ఠను నిలబెట్టాలని ఆకాంక్షించారు. తమ ప్రతిభను గుర్తించి తమకు క్రీడా పోటీలు నిర్వహించి ఎంపిక చేసిన అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. డివిజనల్ స్థాయిలో జరుగు పోటీలలో ఇదే స్ఫూర్తితో విజయం సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజగోపాల్, లక్ష్మీనారాయణ, గౌస్ ఖాన్, అశోక్ రెడ్డి, పిడిలు లలిత, ప్రసాద్, పిడిల మండల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన జెడ్పి హెచ్ ఎస్ విద్యార్థులు

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

*ఎంఇఓ శ్రీధర్ ..*

**రోళ్ల, అక్టోబర్ 30 :**
మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో వందశాతం ఉతిర్ణత సాధించాలని ఎం ఇ ఓ శ్రీధర్ సూచించారు.మండలంలోని కాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు.ఇటీవల నూతనంగా నియమించబడిన ఉపాధ్యాయుల పరిచయ సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో విద్యార్థులు రాసిన అసెస్మెంట్ పుస్తకాలు పరిశీలించారు. రాబోవు పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ఏ విధంగా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి? ఏ ఏ కార్యక్రమాలు నిర్వహించాలి? ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఏ చర్యలు తీసుకోవాలి? ఏ ఏ సబ్జెక్టుల యందు విద్యార్థులు వెనుకబడ్డా రు? తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా సాయంత్రం అదనంగా తరగతుల నిర్వహించి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించటానికి కలిసి పని చేసి పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఇఓ శ్రీధర్
విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎంఇఓ శ్రీధర్

## పచ్చదనం, పరిశుభ్రత ర్యాలీ

**హిందూపురం, అక్టోబర్ 30:**
.శ్రీ బాలాజీ విద్యా విహార్ ఇంటర్, డిగ్రీకళాశాల, సూగురు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా నాలుగవ రోజు ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప, విద్యార్థులు, పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో పంచాయతీ ఆఫీస్ వద్ద మొక్కలు నాటారు. అదే విధంగా బసవనపల్లి శివాలయం వద్ద ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు మొక్కలు నాటారు. ఇంటిముందు కాలువలు శుభ్రం చేయడంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వీరభద్రప్ప విద్యార్థిని, విద్యార్థులు కాలువలు శుభ్రం చేయడమే కాకుండా ఇంటీ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఇంటి పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దీనివల్ల అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారని ప్రజలకు విద్యార్థులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఎస్. ఎస్. పి. ఓ.భాస్కర్ స్వామి ఆనంద్ పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు


మొక్కలు నాటుతున్న సూగూరు పాఠశాల విద్యార్థులు

# గోకులం షెడ్ల నిర్మాణం పట్టించుకోరా

## టీడీపీ కార్యకర్త పంగ రామాంజినేయులు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 30 :**
పశువుల సంరక్షణకు గోకులం షెడ్డు మంజూరు చేయాలని పలుమార్లు అడిగినా పట్టించుకోవడంలేదని పెద్దకడబూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పంగ రామాంజినేయులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పశువుల అధికంగా ఉన్నాయని, వాటి సంరక్షణ కోసం గోకులం షెడ్డును మంజూరు దరఖాస్తు చేసి ఏళ్లు గడిచాయని తెలిపారు. అయినా అధికారులు గానీ , ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ విజయం కోసం తాను సైనికుడిలా పని చేశానని, అయినా గోకులం షెడ్డు మంజూరు కాలేదన్నారు. తెలుగుదేశం పార్టీలో వర్గాలు ఉండడం వల్ల ఒక నాయకుని దగ్గరకు వెళితే నీవు నా వర్గానికి చెందిన వాడు కాదని నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. టీడీపీలో వర్గాల మూలంగా సామాన్య కార్యకర్త ఏ నాయకుని దగ్గరకు వెళ్లాలో అర్థం కాక మానసిక ఆవేదనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా మంత్రాలయం ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడి తనకు గోకులం షెడ్డును మంజూరు చేయించాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న టీడీపీ కార్యకర్త పంగ రామాంజినేయులు

# బుర్రకథ కాశన్నకు సత్కారం

**ఆదోని, అక్టోబర్ 30:**
ప్రపంచ కథల దినోత్సవం పురస్కరించుకొని లలిత కళా సేవ సంస్థ ఆధ్వర్యంలో బుర్రకథ కాశీకి ఘనసత్కారం నిర్వహించారు. ఆయన భార్య ఈరమ్మ. వారికి ఆరుగురు కుమారులు ఇద్దరు కూతుర్లు. కాశన్న ముత్తాతలు, తాతల కాలం నుండి తండ్రి నుండి వంశపారంపర్యంగా అందుపుచ్చుకున్న బుర్రకతనే జీవన పరమాధివిగా భావించి బాలనాగమ్మ, ఎల్లమ్మ, కుమార్ రాయుడు, ఆరేవాళ్లు, బొబ్బిలి నాగిరెడ్డి, మహాయోగి లక్ష్మమ్మ, చరమందరాజు మొదలైన దాదాపు 32 కథలను చాలా పల్లెల్లోనూ పండుగలు తిరణాల సందర్భంగా చెబుతూ తన జీవనం ప్రసాదిస్తున్నారు. ఈ కథల ద్వారా ప్రజల్లో మానసిక వికాసం, విజ్ఞానం పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు . ఈ సందర్భంగా లలిత కళా సేవ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లారెడ్డి మాట్లాడుతూ కాశన్న బుర్రకథ పితామహుడుగా పేరుపొందారన్నారు. పెద్దయ్య , కొండయ్యను ఆదర్శంగా తీసుకొని కథలు చెబుతూ ప్రజల్లో గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. పురాణేతిహాసాల్లోని పాత్రలను బుర్రకథలు, హరికథల ద్వారా చెప్పేవారని, ఆ తర్వాత అవి కూడా సక్రమంగా అర్థం కాక తోలుబొమ్మలాటలు ద్వారా కథలు చెప్పేవారిని, అవి అర్థం కాక నాటకాల రూపంలో మానవులే పౌరాణిక పాత్రలు ధరించి ఆయా పండుగ సందర్భంగా ప్రజల్లో నైతిక విలువలను పెంపొందిస్తూ సామాజిక కలిగించే వారన్నారు. తద్వారా అన్నదమ్ముల ఐక్యత, భార్యాభర్తల అనురాగం, అక్కాచెల్లెల్ల అన్యోన్యత పెరిగేదన్నారు. నేడు టీవీ. సినిమాల వల్ల ప్రజల్లో నైతిక విలువలు తగ్గడం బాధాకరమన్నారు. నేడు ఎవరికి వారే యమునా తీరే అన్న తీరుగా నేడు ప్రసార మాధ్యమాల వల్ల మానవ సంబంధాలు అడుగంటాయన్నారు. నాటి సంస్కృతి సంప్రదాయాలు కొనసాగాలంటే ఇలాంటి అతికథలు , బుర్రకథలు, పౌరాణిక సాంఘిక నాటకాలు ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కొంతమంది అధిక మొత్తంలో కేటాయించాలని, ఇలాంటి కళాకారులకు ఆర్థిక సహకారం చేయాలని, పెన్షన్ సౌకర్యం కలిగించాలని, ఐడెంటి కార్డులు ఇవ్వాలని, ఇండ్లు మంజూరు చేయాలని, , కళాకారుని ఆయా సందర్భాల్లో సత్కరించాలని, అప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బుడగ జంగాల వారికి, బుర్రకథలను నమ్ముకుని ఉన్నటువంటి వారికి వారి కులం పేరు కూడా రాజ్యాంగంలో పొందుపరచకపోవడం దురదృష్టకరమన్నారు. అదే విధంగా వారి కులానికి రిజర్వేషన్లు కేటాయించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. పిల్లలను పాఠశాలలో చేర్చడానికై వెళితే ు కులం సర్టిఫికెట్ లేనిదే మిమ్ములను చేర్చుకోమని చెబుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించి బుడగ జంగాల వారికి కులం సర్టిఫికెట్లు ఇవ్వాలని రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. లేదంటే ప్రతిపక్షాలు, పోరాట సంఘాలతో కలుపుకొని నిరాహార దీక్షలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకులు మేనల్లుడు సంగీత విద్వాంసులు రుద్రాక్షల మహేష్, సీనియర్ కళాకారుడు వలి సాబ్ పాల్గొన్నారు.


లలిత కళా సేవ సంస్థ ఆధ్వర్యంలో బుర్రకథ కాశీకి ఘనసత్కారం చేస్తున్న దృశ్యం


బుర్రకథ కాశీకి ఘనసత్కారం చేస్తున్న దృశ్యం


స్వరూపానంద స్వామితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

# అతిరుద్రయాగాన్ని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు అక్టోబర్ 30:**
ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం నుండి విశ్వశాంతి కోసం జరిగే అతిరుద్ర హెూమాన్ని ఎమ్మిగనూరు ప్రజలందరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు వివర్స్ కాలనీ మైదానంలోని యాగానికి సంబంధించిన ఏర్పాట్లను స్వరూపానంద స్వామితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ యాగానికి తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. యాగం ఎమ్మిగనూరులో చేయాలని నిర్ణయించుకున్న స్వరూపానంద స్వామికి, ఆయన సంకల్పానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడైతే హెూమాలు యాగాలు జరుగుతాయో అక్కడ పుణ్యఫలాలు లభిస్తాయని చరిత్ర చెబుతుందని ఆయన అన్నారు. ఈ యాగం ద్వారా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్రానికి, దేశానికి, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు .


స్వరూపానంద స్వామితో కలిసి విశ్వశాంతి అతిరుద్ర యాగం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

# ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల మానవహారం.. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. షాబీర్ బాష..

**ఆదోని, అక్టోబర్ 30:**
ఆదోని మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ భాష డిమాండ్ చేశారు.గురువారం ఆదోని పట్టణంలో స్థానిక ఎమ్మిగనూరు కూడలి నందు విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు డి. సోమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ భాష మాట్లాడుతూ పిపిపి విధానం ద్వారా ఆదోని లో ఉన్న మెడికల్ కళాశాలను పిపిపి లో భాగంగా ప్రైవేటీకరణకు పూనుకోవడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కళాశాల సీట్లను అమ్మకానికి పెట్టారంటూ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నారా లోకేష్ గారు, ఇతర ప్రతినిధులు ప్రచారాలు చేసుకొని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తిగా మెడికల్ విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెస్తామని అనేక హామీలు ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతామని, గత ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తుందని, ప్రైవేట్ పరం చేసిన ప్రజా ఆస్తులను ప్రజలకు అప్పగిస్తామని చెప్పి,నేడు పూర్తిగా వాటికి భిన్నంగా వ్యవహరిస్తూ, మిగిలిన ప్రభుత్వ ఆస్తులను పూర్తిగా తాకట్టు పెట్టి, ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 107,108 జీవోల వలన మెడికల్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపే వాటిని రద్దు చేస్తామని సాక్షాత్తు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థులకు హామీ ఇచ్చి, అవేమీ రద్దు చేయకుండా, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను మరింత అందాన్ని ద్రాక్షలా కూటమి ప్రభుత్వం మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదోని మెడికల్ కళాశాల పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని, కేవలం వారి యొక్క స్వార్థ ప్రయోజనాలకు ప్రభుత్వ పెద్దల వద్ద మోకరిల్లుతున్నారని, ఏమాత్రం కూడా ప్రజా ప్రయోజనాలు, నియోజకవర్గ అభివృద్ధిని పరితపించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ తక్షణమే ఉపసంహరించుకొని, పిపిపి విధానాన్ని రద్దుచేసి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆఫీస్ బేరర్స్ శరత్ కుమార్,రంగస్వామి, థామస్, దస్తగిరి, పట్టణ అధ్యక్ష, కోశాధికారిలు శ్రీకాంత్,శేఖర్, సహాయ కార్యదర్శిలు శివ,మోహన్, ఉపాధ్యక్షులు హుసేని,వినయ్,వీరేష్,గర్ల్స్ కమిటీ నాయకురాళ్లు భార్గవి,మౌని, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన

**పెద్దకడబూరు, అక్టోబర్ 30 :**
విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐ నిరంజన్ రెడ్డి, ఆదోని ఏఎంవీఐ ఆవేశ్ ఖాన్ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ సుశీలమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సుకు హాజరైన కళాశాల విద్యార్థులు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

# తాలూకా స్థాయి పోటీల విజేత జెడ్పీ విద్యార్థి వీరేంద్ర

**పెద్దకడబూరు, అక్టోబర్ 30 :**
పెద్దకడబూరు మండలంలోని వివిధ జెడ్పీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని 8, 9,10 తరగతులలో చదువుచున్న విద్యార్థులకు ముందుగా పాఠశాల స్థాయిలో వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులతో మండలస్థాయిలో వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించి ఇందులో గెలిచిన వారితో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. వీరేంద్ర అనే విద్యార్థి అన్ని విభాగాలలో గెలుపొంది గురువారం మంత్రాలయంలో జరిగిన తాలూకా స్థాయిలో విజేతగా నిలిచారు. నవంబర్ 26న అసెంబ్లీలో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తారని, వీరేంద్రకు అసెంబ్లీకి వెళ్లేందుకు అవకాశం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ స్వామిరాజు, విద్యార్థులు అభినందించారు.


తాలూకా స్థాయిలో విజేతగా నిలిచిన పెద్దకడబూరు జెడ్పీ విద్యార్థి వీరేంద్ర



వీరేంద్రను అభినందిస్తున్న అభినందిస్తున్న దృశ్యం

# ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందజేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం వినతి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 30 :**
ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందజేయాలని గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట, చిన్నతుంబం, పెద్దకడబూరు గ్రామాల సచివాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ మాట్లాడుతూ అధిక వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో రైతాంగం సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో గ్రామాలలో పనులు కరువైయ్యాయని గుర్తు చేశారు. చేసేది లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో వలసలను నివారించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. దీనికి తోడు ఉపాధి వేతనాలు సకాలంలో అందించడం లేదన్నారు. వలసలు వెళ్లే తల్లిదండ్రులతోపాటే పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు సైతం వెళ్లడంతో పాఠశాలల్లో హాజరు శాతం తగ్గిపోతుందన్నారు. ఇప్పటికే మూడు నెలల ఉపాధి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి వలసలు నివారించడానికి ఉపాధి పనులను అమలు చేయాలని, కూలీలకు సకాలంలో వేతనాలు అందజేయాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బాపురం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


కల్లుకుంట సచివాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


చిన్నతుంబలం సచివాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# 5న వాహనాల వేలం

## ఎక్సైజ్ సిఐ రమేష్‌రెడ్డి ..

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 30:**
ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఎమ్మిగనూరులో వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన, సీజ్ చేసిన 9 వాహనాలు, 6 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు, ఒక కారు వేలం వేయనున్నట్టు ఎక్సైజ్ సిఐ రమేష్‌రెడ్డి తెలిపారు. నవంబర్ 5వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి సమక్షంలో ఎమ్మిగనూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నామన్నారు. ఆసక్తిగల వారు స్టేషన్ కార్యాలయం వద్దకు ముందుగానే వచ్చి సంప్రదించాలన్నారు.



# ఆరోగ్యశ్రీని పునరుద్ధరించాలి

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీ బి.మాబుసాహెబ్ ..

**కౌతాళం, అక్టోబర్, 30:**
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీని పునరుద్ధరించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీ బి.మాబుసాహెబ్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రులలో బిల్లును చెల్లించలేక సతమతమవుతున్నారని తమ అనారోగ్య సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి ఆరోగ్యశ్రీని పునరుద్ధరించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు.




ఉసిరి చెట్టుకు పూజలు చేస్తున్న దృశ్యం

# సాయిబాబా ఆలయంలో కార్తీక మాస వనభోజనాలు

**కోసిగి. అక్టోబర్ 30 :**
కార్తీక మాసంలో భాగంగా కోసిగి శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం నాడు సాయి సేవక్ గట్టు రమేష్ ఆధ్వర్యంలో కార్తీక వనబోజనాలు నిర్వహించారు. ముందుగా శ్రీ షిరిడి సాయి బాబా కు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉసిరీ చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉసిరి చెట్టు భక్తులకు కార్తీక వనబోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సేవక్ రమేష్ మాట్లాడుతూ కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదని ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు.కనుక ప్రతి ఒక్కరూ కార్తీక మాసాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించాలన్నారు.ఇందులో మాజీ సర్పంచ్ ముత్తురెడ్డి, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి బదిలీ

**కోసిగి. అక్టోబర్ 30:**
కోసిగి ఎస్సై గా ఇప్పటివరకు విధులు నిర్వహించిన హనుమంత రెడ్డి కర్నూలు టూ టౌన్‌కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కోసిగి నూతన ఎస్సైగా అన్నయ్య జిల్లా నుండి రమేష్ రెడ్డి బదిలీపై కోసిగికి వస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుత ఎస్సై హనుమంత రెడ్డి కోసిగి ఎస్సైగా బాద్యలు చేపట్టి సంవత్సరం కూడాతిరుగక ముందే బదిలీ కావడం కోసిగిలో చర్చనీయాంశంగా మారింది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి యువత సిద్ధంగా ఉండాలి

## టీడీపీ యువనేత వడ్డేవాటి చిన్న..

**పెద్దకడబూరు, అక్టోబర్ 30 :**
ఏపీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేసేందుకు ముందుకు రావాలని టీడీపీ యువనేత వడ్డేవాటి చిన్న పిలుపునిచ్చారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు యువత కృషి చేస్తారన్నారు. టీడీపీ అధిష్టానం యువతకు పెద్దపీట వేస్తుందని, ఇందుకు యువత ముందడుగు వేయాలని కోరారు.



# ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యం

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..

**బద్వేల్ అక్టోబర్ 30:**
రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర తుపాను పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్య తనిస్తూ పటిష్ట చర్యలు చేపట్టిందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ ఎన్జీవో కాలనీ మంచూరు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యమని ఆయన ఉద్ఘాటించారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. తుపాను హెచ్చరికలు రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని వెంటనే అప్రమత్తం చేశారు. అదేవిధంగా, మంత్రులు, ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు అండగా నిలవాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుతో సహా ప్రజా ప్రతినిధులు వెంటనే ప్రజల్లోకి వెళ్లి బాధితులకు అండగా నిలబడి సహాయక చర్యలను పర్యవేక్షించారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం 24 గంటలూ శ్రమిస్తూ సహాయక చర్యలు చేపట్టారన్నారు. మొంథా తుపానును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేశారని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



# నేడు కృష్ణవేణి నది మాతకు ప్రత్యేక హారతి

### సారే సమర్పించనున్న శ్రీశైల దేవస్థానం అధికారులు

**శ్రీశైలం, అక్టోబర్ 30 :**
శ్రీశైలంలో జరుగుతున్న కార్తీకమాసోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రంసాయంత్రం పాతాళగంగ వద్ద కృష్ణమ్మహారతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణినదీమతల్లికి పూజాదికాలు, సారె సమర్పణ, దశహారతులను నిర్వహిస్తారు.. పాతాళగంగ వద్ద నెలకొల్పబడిన కృష్ణవేణి నదీమతల్లి విగ్రహానికి పూజాదికాలు జరిపించబడుతాయి. ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా మహాగణపతిపూజ జరిపించబడుతుంది. తరువాత పాతాళగంగ వద్ద నెలకొల్పబడిన కృష్ణవేణి నదీమతల్లికి పూజాదికాలు నిర్వహిస్తారు.

సంప్రదాయాన్ని అనుసరించి నదీమతల్లికి ఏకహారతి, నేత్రహారతి, బిల్వహారతి, నాగహారతి, పంచహారతి, సద్యోజాతాది పంచహారతులు, కుంభహారతి, నక్షత్రహారతి, రథహారతి, కర్పూరహారతులు ఇస్తారు. ఈ విశేష కార్యక్రమంలో భక్తులు స్థానికులు పాల్గొని స్వామి అమ్మవార్లకుపాకటాక్షాలు పొందాలని కార్యనిర్వహణ అధికారి ఎం శ్రీనివాసరావు కోరారు

ఏకహారతి..ఈ ఏకహారతిని దర్శించడం వలన భగవదనుగ్రహం లభిస్తుంది. అభీష్టాలు సిద్ధిస్తాయి. నేత్రహారతి..ఈ నేత్రహారతి దర్శనం వలన ఆరోగ్యం చేకూరుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. బిల్వహారతి..ఈ బిల్వహారతి దర్శనం వలన సకల ఐశ్వర్యాలు కలుగుతాయి.

నాగహారతి.. ఈ నాగహారతి దర్శనం వలన సమస్త సర్పదోషాలు తొలగిపోతాయి. వివాహం, సంతానం కలుగుతాయి. పంచహారతి.. ఈ పంచహారతిని దర్శించడం వలన ప్రకృతి వైపరీత్యాలు నివారించబడుతాయి. సకలశుభాలు కలుగుతాయి. సద్యోజాతాది..పంచహారతులు : ఈ సద్యోజాతాది పంచహారతి దర్శనం వలన శివకటాక్షం సిద్ధిస్తుంది. సకల సంపదలు కలుగుతాయి. కుంభహారతి.. ఈ కుంభహారతిని దర్శించడం వలన సకల శుభాలు కలుగుతాయి. సంపదలు కలుగుతాయి. నక్షత్రహారతి.. ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతకదోషాలన్ని తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.

రథహారతి.. ఈ రథహారతిని దర్శించడం వలన పాపాలన్నీ పరిహరింపబడుతాయి. కోరికలన్నీ నెరవేరి సౌభాగ్యం, సౌఖ్యం చేకూరుతాయి. కర్పూరహారతి.. ఈ కర్పూరహారతి దర్శనం వలన మనోదోషాలు తొలగిపోతాయి. భగవంతుని కరుణాకటాక్షాలు లభిస్తాయి.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్‌కు స్వాగతం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 30:**
పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ నిర్భార్ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. పీవీకేకే కళాశాలకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాల చైర్మన్ కిషోర్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికారు. అనంతపురం శివారు ప్రాంతంలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన ఆత్మ నిర్భార్ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, వంశీ హాజరయ్యారు. పివి కేకే ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ, ఆత్మ నిర్భార్ భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పం అన్నారు. విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ ఉత్పత్తుల వాడకాన్ని పెంచుకోవాలని సూచించారు. స్థానికంగా మనం ఉత్పత్తి చేసే పంటలు వస్తువులు వాటిని వాడాలని పేర్కొన్నారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం అన్ని మతాలను ,కులాలను సమానత్వంగా గౌరవిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి, వంశీధర్, అనంతపురం జిల్లా బిజెపి నాయకులు లలిత్ కుమార్, పీవీకే కే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

### వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి ..

**ముద్దనూరు అక్టోబర్ 30:**
పంటలు వేసే ప్రతి రైతు వ్యవసాయ అధికారులే వ్యవసాయ శాస్త్రవేత్తలకు పంట సమాచారం తెలుపుతూ వారి ఆదేశానుసారమే మందు పిచికారి చేయాలని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజు గురువాయుపల్లె తిమ్మాపురం పొలాలలో గురువారం వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు రబీ సీజన్లో సాగుచేసిన శనగ,ప్రొద్దుతిరుగుడు,కంది,మొక్కజొన్న పంటలను డాట్ సెంటర్ సమన్వయ కర్త,డాక్టర్ యన్.క్రిష్ణ ప్రియ మరియు (ఏ ఆర్ యస్) వ్యవసాయ పరిశోధనా స్థానం ప్లాంట్ పెథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వి.మాధురి, సైన్స్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సి. యాస్మిన్ లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తో కలిసి పలు పంటలను పరిశీలించారు.ఈ సంధర్భంగా శాస్త్రవేత్త వి.మాధురి మాట్లాడుతూ రైతులు శనగ పంటలో నీరు నిలబడకుండా చూసుకోవాలి అని సూచించారు.4 రోజుల వ్యవధి తర్వాత హెక్సా కొనజోల్ అనే మందును 2 యమ్.యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అని సూచించారు.అలాగే 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి శాస్త్రవేత్తలు

కలిపి పిచికారీ చేసుకోవాలి అని సూచించారు.
ఈ విధంగా చేయడం వల్ల వేరుకుళ్ళు తెగులు వ్యాప్తి చెందకుండా ఉంటుంది అని తెలిపారు. అనంతరం యన్. క్రిష్ణ ప్రియ మాట్లాడుతూ కంది పంటను పరిశీలించి మొదటి సారి వేప నూనె 5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చెయాలి అని సూచించారు.తదుపరి శనగ మినికిట్స్ కిట్లను రైతులకు అందించారు. తదుపరి కె తిమ్మాపురం గ్రామంలో రైతు బి.ప్రసాద్ రెడ్డి సాగు చేసిన ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించి కాండపు కుళ్లు వైరస్ తెగులు నివారణకు గాను ఇమిడాక్లోప్రిడ్ మందును 17.8 యస్.యల్ 0.4 యం యల్ వీటితో పాటు 19.19.19 అనే ఎరువును 10 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని శాస్త్రవేత్త వి.మాధురి తెలిపారు.7నుండి10 రోజుల వ్యవధిలో ఇమమేక్టిన్ బెంజిట్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే లద్దె పురుగును నివారించవచ్చును అని తెలిపారు. శాస్త్రవేత్త సి.యాస్మిన్ మాట్లాడుతూ తామర పురుగులు నివారణకు 8 నుండి10 నీలి రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకుడు చింతా శివ రామిరెడ్డి,ప్యాక్స్ సొసైటీ ఛైర్మెన్ రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి ,కె.తిమ్మాపురం టిడిపి గ్రామ నాయకుడు బి.ప్రసాద్ రెడ్డ్, సుబ్బారెడ్డి,సుదర్శన్ రెడ్డి, ఆర్. గ్రామ రైతు సోదరులు , రైతు సేవా కేంద్ర సిబ్బంది సందీప్,సుధాకర్, సుధ,పాల్గొన్నారు.

# నిధులు లేక నిలిచిపోయిన అంగన్వాడీ భవనాలు

### పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు..

**దువ్వూరు, అక్టోబర్ 30:**
దువ్వూరు మండలంలోని వెంకుపల్లె, దువ్వూరు 8,బాలయపల్లె, నీలపురం 2 గ్రామలలో అంగన్వాడీ నూతన భవనంలకు నిధులు లేవంటు గోడలవద్దే నిలచిన వైనం. అలాగే దువ్వూరులో అంగన్వాడీ 8 వ భవనం కూడ స్లాబ్ లో నిలిచింది. మొత్తం 4 అంగన్ వాడీ కేంద్రం భవనాలు గత వైసిపి



వెంకుపల్లిలో గోడల వరకు నిర్మించిన అంగన్వాడీ భవనం



దువ్వూరులో స్లాబ్ లెవెల్‌లో నిలిచిన అంగన్వాడి భవనం

ప్రభుత్వం లో బేస్ మట్టం వరకు కాగా, 2024 లో కూటమి ప్రభుత్వం వచ్చాక గోడల వరకు పనులు చేసి తరువాత నిలిచిపోయిన అంగన్వాడి భవనంలకు, ప్రస్తుతం కుడుస్తున్న వర్షాలకు గోడలు పడిపోయో పరిస్థితి ఉందంటున్న ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు , ప్రజా ప్రతినిధులు నిర్మాణాలలో ఉండి ఆగిన అంగన్వాడి భవనాలపై దృష్టి పెట్టి నిధులు మంజూరు చేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# ౫౦ సంవత్సరాలైనా సీసీ రోడ్లు వేయరా..

### గ్రామంపై చిన్నచూపు ఎందుకో.. సురాయిపల్లె వాసులకు భూములు చూపించరా.. సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్..

**అట్లూరు, అక్టోబర్ 30:**
సూరాయపల్లి గ్రామం వెలసి 50 సంవత్సరాలైనా, ఇప్పటికీ ఆ ఊరికి ప్రధాన దారికి, సీసీ రోడ్డు వేయకపోవడం దుర్మార్గమని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ మండిపడ్డారు. గురువారం సురాయిపల్లి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ, అట్లూరు మండలం, మాడుపూరు పంచాయతీ , సూరాయపల్లి గ్రామం, గత 50 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న, ఇప్పటివరకు ప్రధాన రహదారికి సీసీ రోడ్డు వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ గ్రామంలో దాదాపుగా 70 బీసీ పేద కుటుంబాలు జీవిస్తున్నారని,మన్యం వారి పల్లె వద్ద నుండి సూరాయి పల్లెకు పోవుటకు ప్రధాన రహదారి కిలోమీటర్ పైన ఉంటుందని, ఈ దారి గత వైసిపి ప్రభుత్వంలో సిసి రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ, స్థానిక నాయకులు అడ్డుకున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. అంతేకాకుండా ఈ గ్రామ ప్రజలకు 40 కుటుంబాలకు ఒకటిన్నర ఎకరా చొప్పున సాగుభూమి కేటాయిస్తూ వారికి పాస్ బుక్కులు మాత్రమే ఇచ్చారని, పట్టాలు ఇవ్వలేదని ఏదో మొక్కుబడిగా ఐదారు మందికి భూములు చూపించారు తప్ప, ఇప్పటివరకు




నిరసన తెలుపుతున్న సిపిఐ నేతలు

మిగిలిన వారికి ఎవరికీ చూపించలేదని వారి భూమి ఎక్కడ ఉందో వారికే తెలియదు అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు, పాలకులు స్పందించి ప్రధాన రహదారి అయిన,మన్యం వారి పల్లె వద్ద నుండి సూరాయపల్లె వరకు సిసి రోడ్లు వేయించి, వారి భూములు వారికి చూపించాలన్నారు, లేనిపక్షంలో గ్రామస్తులతో, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అట్లూరు మండల కార్యదర్శి శేషారెడ్డి నాయకులు సుబ్బారెడ్డి, శీను,వెంకటేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**ముద్దనూరు, అక్టోబర్ 30 :**
భారతదేశపు మనిషిగా పేరుగాంచిన వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు శుక్రవారం దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నారు. నాట ఆయన పోరాటపరితమే మన స్వసంత్ర జీవన మనగడకు సోపానం, ఇలాంటి మహోన్నత వ్యక్తులలో ఒకరైన ఈయన గురించి కొంతైనా తెలుసుకుందాం. ఈయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నాదిగా గ్రామంలో జువేరు భాయ్, లార్డ్ బాయ్ నాలుగో సంతానంగా జన్మించారు. ఈయన తండ్రి జువారి బాయ్, ఝాన్సీ లక్ష్మి భాయ్, దళంలో స్వాతంత్రం కోసం 1857లో పోరాడినట్లు చరిత్ర చెబుతుంది.





మహాత్మా గాంధీతో సర్దార్ వల్లభాయ్ పటేల్

అయితే ఈయన ప్రాథమిక, ఆపై విద్యాబాసమంతా సొంత ఆ చుట్టుపక్క లా గ్రామాల్లోఊర్లోనే సాగించి, న్యాయ శాస్త్ర విద్య కోసం ఇంగ్లాండు వెళ్లారు. న్యాయ పట్టా స్వీకరించిన అనంతరం అహ్మదాబాద్ లోని ఆయన ప్రాక్టీస్ మొదలుపెట్టి, మహాత్మా గాంధీ చేస్తున్న ఉద్యమానికి ప్రభావితుడై, 1928లో బార్డోలీ అనే పనులు విధించిన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయన పోరాడి ప్రజలు ఆకర్షించారు. అదే సమయంలో గుజరాత్ అస్పృశ్యత, మద్యపాన నిషేధం, కుల వివక్షత,కు వ్యతిరేకంగా పనిచేశారు.



స్వాతంత్రం సిద్ధించిన అనంతరం ఆయనకు మొట్టమొదటిసారిగా హెూం శాఖ, ఉప ప్రధానిగా మంత్రి గా అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పదవిని అప్పజెప్పారు. అలాంటి మహోన్నత వ్యక్తికి నేడు గుజరాత్ లోని 2016లో ప్రస్తుత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్మించిన 597 అడుగుల కాంస్య సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిమకు జోహార్లు అర్పించనున్నారు.

# కెసి కెనాల్ వాల్ పరిశీలన

### కేసీ కెనాల్ వైస్ ఛైర్మన్ గురువిరెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 30:**
దువ్వూరు మండలం ఎడమడక వద్ద దెబ్బతిన్న కేసీ కెనాల్ రిటైనింగ్ వాల్ ను కేసీ కెనాల్ ఛైర్మన్ గురువిరెడ్డి మరియు మైదుకూరు నియోజకవర్గం డిస్ట్రిబ్యూటీ ఛైర్మన్ లు కోనేటి హరినాథ్,రెడ్యం రవీంద్రారెడ్డి లు పరిశీలించారు . మెంథా తుఫాన్ వలన ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై కేసీ కెనాల్ 244.150. కిలోమీటర్ వద్ద. వక్కిలేరు ఆక్టువాలు దగ్గర రిటైనింగ్ వాల్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై కేసీ కెనాల్ సైడ్ వాల్ దెబ్బతినిందని వీటికి ప్రత్యామ్నాయంగా కేసీ కెనాల్ రైతులకు ఇబ్బంది కలగకుండా ఇసుక భస్తాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు అప్రమత్తమై ఇసుక సంచులను దెబ్బతిన్న రిటైనింగ్ వాల్ దగ్గర ఏర్పాటు చేశారు. అనంతరం వీరు రాజోలి జలాశయాన్ని పరిశీలించారు ప్రస్తుతం 65,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అందువలన కేసి కెనాల్ కు నీటిని తగ్గించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ఈఈ ప్రతాపరెడ్డి, డి ఈ చిన్నపుల్లయ్య, జేఈలు పవన్ కుమార్ రెడ్డి, జమాల్ వలి, గురునాథ్ రెడ్డి, దువ్వూరు మండల కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ కోనేటి హరినాథ్, కాజీపేట డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ రెడ్యం రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న రిటైనింగ్ వాల్‌ను పరిశీలిస్తున్న ఛైర్మన్లు, కేసీ కెనాల్ అధికారులు

# అమరవీరుల త్యాగఫలం భావితరాలకు స్ఫూర్తి కావాలి

### సిఐ దస్తగిరి ..

**ముద్దనూరు, అక్టోబర్ 30:**
అమరవీరుల త్యాగ ఫలితం భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలని సీఐ దస్తగిరి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పోలీసుల అమరవీరుల వారసత్వాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగంలో పోలీస్ లకు ఇచ్చిన అధికారంతో పోలీసులు ప్రతిరోజు ప్రమాదాలతో సహవాసం చేస్తూ సంఘ విద్రోహ శక్తుల కు సింహస్వప్నమై ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుని అమరులైన పోలీసులకు మనమందరం జోహార్లు తెలపాలని అన్నారు. అలాగే మీరు భవిష్యత్తులోఖాకీ చొక్కా వేసుకున్న చట్టాలకు అనుగుణంగా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఐ దస్తగిరి

# డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు వారి నూతన గృహప్రవేశ ఆహ్వానం

**బద్వేల్, అక్టోబర్ 30:**
డీసీసీబీ బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నూతన గృహప్రవేశానికి బద్వేల్ పట్టణంలోని పలువురికి ఆహ్వాన పత్రికలను శ్రీమతి మంచూరు సుజాత, మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మంచూరు మనీషా రెడ్డి, మంచూరు తేజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందజేశారు. ఆర్యవైశ్య వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు, కడప జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ కనుమర్ల పూటీ ప్రసాద్ , ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్, అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులురెడ్డికి ఆహ్వాన పత్రికలు అందించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, టిడిపి నాయకుడు బోవిల్ల నరసింహారెడ్డి, నవీన్ రెడ్డి, పొత్తపి నరసింహతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.



గృహప్రవేశ ఆహ్వాన పత్రిక అందిస్తున్న దృశ్యం

# వాహనాల రాకపోకలకు సన్నాహాలు

**ముద్దనూరు, అక్టోబర్ 30 :**
స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో శివాలయం సమీపంలో ఉన్న కాయనవంక బ్రిడ్జిని గురువారం జాతీయ రహదారి అధికారులు పరిశీలించారు. గత కొన్ని రోజులుగా ప్రయాణికుల (బస్సులు) ఇతరత్రా చిన్నచిన్న వాహనాలు జమ్మలమడుగు వైపు నుండి ఈ రహదారి కొండముద్దనూరు బస్టాండ్ రాకపోవడమే కాకుండా బైపాస్ రహదారి నుండి వాహనాలు చుట్టూ తిరిగి రావడంతో వాటి ఇంధనం ఖర్చును, ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న వాహనాలు రాకపోకల్లో అంతరాయం జరుగుతుంది. అని ఆలోచించిన అధికారులు ప్రస్తుతం జరుగుతున్న రహదారి నిధులనుండే పనులు చేసి, తాత్కాలికంగా వాహనాలు రాకపోకలు ఏర్పాటు చేసేందుకు జాతీయ రహదారుల అధికారి ఈ ఈ సుధాకర్ అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి విశ్వనాథ్ పరిశీలించారు. రెండు,మూడు,రోజుల్లో ఈ రహదారి నుండి ముద్దనూరు గ్రామంలోకి వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.



కాయనవంక బ్రిడ్జిని పరిశీలిస్తున్న అధికారులు

# ముందస్తు జాగ్రత్తలతో రొమ్ము క్యాన్సర్ నివారించవచ్చు

## అపోలో వైద్యులు ..

**నెల్లూరు, అక్టోబర్ 30:**
ప్రతి స్త్రీ తన వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ కోసం రోజ ఒక్క క్షణం కేటాయిస్తే ఎన్నో ప్రమాదకరమైన వ్యాధుల నుండి బయటపడి ఆనందకరమైన జీవితాన్ని గడిపే అవకాశం ఉందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్ రెడ్డి, ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ సూచించారు. ప్రధానంగా రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా సులభంగా గుర్తించవచ్చునన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో మహిళలకు ప్రత్యేకంగా రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్, ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వి.వి. ప్రసాద్ రెడ్డి,డాక్టర్ హరిత, డాక్టర్ శ్రీరామ్ సతీష్ మాట్లాడుతూ ఈ అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా అనేకఅవగాహనకార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. ప్రధానంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో" చెక్ - ఓలేట్ " ( చాక్లెట్ ) పేరుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతీ స్త్రీ తన వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతీ రోజూ ఒక్క క్షణం సమయం కేటాయిస్తే వారి జీవితం చాక్లెట్ కంటే తీయగా ఉంటుందన్న అర్థంతో " చెక్ - ఓలేట్ " కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.అంతర్జాతీయ గణాంకాల ప్రకారం భారతీయ మహిళల్లో క్యాన్సర్ సంభవం మరియు మరణాలకు రొమ్ము క్యాన్సర్ ప్రధానంగా ఉందని, ప్రతీ ఏడాది క్యాన్సర్ కేసుల్లో పేరుగుతున్నా,స్క్రీనింగ్ టెస్టుల నిర్వహణ విషయంలో భారతదేశం


మాట్లాడుతున్న అపోలో వైద్యులు

వెనుకబడి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే అపోలో హాస్పిటల్స్ సంస్థ క్యాన్సర్ నివారణ చర్యల్లో భాగంగా మహిళలకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని వెల్లడించారు. మహిళలు చిన్న చిన్న స్వీయ పరీక్షల ద్వారా రొమ్ము క్యాన్సర్ లక్షణాలను ముందే గుర్తించవచ్చునని, వెంటనే వైద్యులను సంప్రదిస్తే దాన్ని త్వరగా నివారించే అవకాశం ఉందన్నారు. 40 ఏళ్లు పై బడ్డ ప్రతీ మహిళా నెలకోసారి రొమ్ములకు చిన్న చిన్న స్వీయ పరీక్షలు చేసుకోవాలని, అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు.స్వీయ పరీక్ష చేసుకోలేని వారు కనీసం ఏడాదికి ఓ సారి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని డాక్టర్ జి.వి.వి. ప్రసాద్ రెడ్డి డాక్టర్ హరిత, డాక్టర్ శ్రీరామ్ సతీష్ మహిళలను కోరారు.నెల్లూరు అపోలో హాస్పిటల్ లో రొమ్ము క్యాన్సర్ కు తక్కువ ఫీజుతోనే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సభ్యులు

# రక్తదాన శిబిరం

**గూడూరు, అక్టోబర్ 30 :**
ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు శ్రీ డేగ రవి రాఘవేంద్ర పిలుపుమేరకు మాలవ్య నగర్ కళ్యాణ మండపంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా రక్త శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్దాల అయ్యప్ప పర్సనల్ సెక్రెటరీ రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు ఉప్పుతొట్టి వేము, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## వేమిరెడ్డి దంపతులు..


దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు

**నెల్లూరు, అక్టోబర్ 30 :**
కార్తీక మాసం నేపథ్యంలో కోటి సోమవారం సందర్భంగా శివ పార్వతుల ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం నెల్లూరు నగరంలోని మూలాపేటలో ఉన్న శ్రీ మూలస్థానేశ్వరస్వామివారిని, అమ్మవార్లను వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.కార్తీక మాసానికి ప్రత్యేక విశిష్టత ఉందని చెప్పారు. స్వామివారి ఆశీసులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

# మాలేపాటి సుబ్బానాయుడు మృతి తీరనిలోటు

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ..

**నెల్లూరు, అక్టోబర్ 30:**
రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవెలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, భాను చందర్‌ల చిత్రపటాలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు నివాళులు అర్పించారు. గురువారం మాలేపాటి సుబ్బానాయుడు, భాను చందర్ దశదిన కర్మలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనేందుకు దగదర్తి రావడం


మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి


పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రముఖులు, నాయకులు

విచారకర మన్నారు.పార్టీ అధికారంలో లేనిరోజుల్లోనే పార్టీని నిలబెట్టారని చెప్పారు.పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసిన ఇద్దరు మంచి నాయకులను కోల్పోవడం బాధాకరమన్నారు.మాలేపాటి సుబ్బానాయుడు తమకు ఎంతో ఆప్తులని,వారి మృతి తీరని లోటన్నారు.దగదర్తి మండల అధ్యక్షుడిగా,కావలి నియోజకవర్గ ఇన్ చార్జిగా,రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీకి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని గుర్తు చేశారు. మాలేపాటి సుబ్బానాయుడు చివరి కార్యక్రమం మా కోవూరులో జరిగిందని గుర్తు చేశారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయడమే గాక మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారని, ఎంతో ఆప్యాయంగా ఉండే కుటుంబసభ్యుడిని కోల్పోయామన్నారు. సుబ్బానాయుడు కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.


తుఫాను బాధితులను ఆదుకున్న ఏఎంసీ సభ్యులు

# తుఫాను బాధితులకు ఉల్లి, ఆలుగడ్డలు పంపిణీ

**గూడూరు, అక్టోబర్ 30 :**
గూడూరు ఏఎంసీ పరిధిలోని గూడూరు, చిల్లకూరు మండల పరిధిలోని తుఫాను బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అచ్చం నాయుడు , తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సూచనలతో రెండు మండలాల వరద బాధిత కుటుంబాలకి గురువారం నాడు ఒక్కో కుటుంబానికి కిలో ఉల్లిగడ్డలు, కిలో ఆలుగడ్డలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెంచలకోన ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ, ఏఎంసి ఛైర్మన్ నీరజ పట్టాభి రామిరెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ సోమిశెట్టి చెంచురామయ్య, సెక్రటరీ, డైరెక్టర్ వేముల సునీల్, ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# వర్షాకాలం సమస్యల పట్ల జాగ్రత్తలు పాటించండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు, అక్టోబర్ 30 :**
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్యం నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో పాటు వర్షంలో తడిసినందువల్ల జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ వై.ఓ నందన్ ఒక ప్రకటనలోతెలియజేశారు. బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వరద ప్రవాహానికి డ్రైను కాలువల పూడికతీత పనులు అన్ని డివిజన్లలో చేపడుతున్నామన్నారు. ప్రజలంతా సహకరించాలని కోరారు. అన్ని డివిజనుల్లో ఇండ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పిస్తున్నామని, ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి వారి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సూచనలు చేస్తున్నామని తెలిపారు. దోమల ఎదుగుదలకు దోహదపడే మంచినీటి సరఫరాలో లీకేజీ ప్రాంతాలు, వాడి పడేసిన టైర్లలో నిల్వ ఉండే నీరు, బహిరంగ ప్రదేశాల్లో డంప్ చేసిన ఖాళీ కొబ్బరి బోండాలలో నిల్వ ఉండే వర్షపు నీరు, పూల కుండీలు, వాడకంలో లేని నీటి తొట్లు, బావులపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు.వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రభలే అవకాశం అధికంగా ఉంటుందని,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కాచి వడగాచిన నీటిని తీసుకోవాలనే అంశాలపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నగరపాలక సంస్థ పరిధిలోని మినరల్ వాటర్ ప్లాంట్లలో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే ప్లాంట్లను మూసివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.నగర పాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులపట్ల సమాచారం,చికిత్స, ఇతర వివరాల కోసం 0861-2316777 నెంబరులో సహాయ సిబ్బందిని 24 గంటలపాటు అందుబాటులో ఉంచామని,మంచినీటి సరఫరా, పారిశుధ్యం అంశాలపై సమస్యలకోసం 0861-2356777 నెంబరు ద్వారా సహాయాన్ని అందించేందుకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు.సంబంధిత సమాచారంకోసంకార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# తుఫాను బాధిత చేనేత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

**నెల్లూరు, అక్టోబర్ 30 :**
తుఫాను బాధిత చేనేత కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ కోరారు. ఈ మేరకు చేనేత జౌళి శాఖ సంచాలకులు రమేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గురువారం చేనేత జౌళి శాఖ అధికారులతో కలిసి నారాయణరెడ్డిపేట గ్రామం ఈశ్వరమ్మ తోటలో మగ్గాలను పరిశీలించామన్నారు. తుఫాను రాష్ట్రాన్ని ముఖ్యంగా నెల్లూరు జిల్లాను అతలాకుతలం చేసిందన్నారు. .చేనేత వృత్తిదారులు జిల్లా మొత్తం మీద నాలుగు వేల కుటుంబాలు,ఉపవృత్తుల మీద 5000 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. జిల్లా మొత్తం మగ్గాలు,పడుగులు తుఫాను కారణంగా చేనేతలందరూ అన్నిచోట్ల పనిని నష్టపోయారన్నారు. మగ్గం గుంతల్లోకి నీరు చేరడం వల్ల పని నిలిచిపోయిందన్నారు. ఈ పరిస్థితి కనీసం 15 రోజుల నుండి నెలరోజుల వరకు కొనసాగుతుందన్నారు. చేనేత వృత్తి కోల్పోయి నేతను ఏ రోజుకు ఆ రోజు చేనేత వృత్తి చేసుకుంటూ జీవనోసాగించుకునే పేదలు, చేనేత వృత్తి కోల్పోయి అప్పులతో ఆకలి చావులతో ఆత్మహత్యలకు బలైపోతున్నారన్నారు. అలాంటి చేనేతలను ఈ కష్టకాలంలో ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. తుఫాను బాధిత చేనేత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చెల్లించాలని కోరుచున్నామన్నారు. కనీసం 10,000 రూపాయలు పైగా పెంచాలని చేనేత కుటుంబాలు కోరుకుంటున్నాయన్నారు. జాతీయ చేనేత దినోత్సవం నాడు ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత విద్యుత్ వెంటనే అమలు జరపాలని,


చేనేత జౌళి శాఖ సంచాలకులు రమేష్‌కి వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

మంత్రిమండలిలో తీర్మానించిన నేతన్న నేస్తం పథకం 25 వేల రూపాయలు కూడా అమలు జరపాలని, సహకార సంఘాలకు ఆప్కో నుండి రావలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని బుధవరపు బాలాజీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ సంచాలకులు బాలసుబ్రమణ్యం, చేనేత ఐక కార్యాచరణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామనాథం రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐకా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఇనుకోటి వెంకట రమణయ్య మరియు చేనేత కుటుంబాలు మహిళలు పాల్గొన్నారు.


కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

# బిరదవోలులో కోటి సంతకాల సేకరణ

**నెల్లూరు, అక్టోబర్ 30:**
పొదలకూరు మండలం బిరుదవోలు గ్రామంలో గురువారం సాయంత్రం జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కాకాణికి ఘన స్వాగతం పలికారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాల సేకరణ జరుగుతోంది.ఈ గ్రామంలో జరిగిన కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మహా ఉద్యమంగా తీర్చి దిద్దిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, యువత,విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి(కొండాపురం), అక్టోబర్ 30:**
కొండాపురం మండలం కొమ్మి గ్రామంలో అంబటి వెంకటసుబ్బయ్య (లేట్) రమణమ్మ కుమారుడు సునీల్ కుమార్ వివాహ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన నలుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వరుడు సునీల్ కుమార్‌కు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సునీల్ కుమార్ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ శుభసందర్భం ఎంతో ఆనందదాయకంగా ఉండాలని అలాగే దంపతులు సుఖశాంతులతో, ఆనందాలతో, పరస్పర గౌరవంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అభినందనలు తెలిపారు. అనంతరం కలిగిరి మండలం లోని వెలగపాడు పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో కేతినేని వారి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. కేతినేని సాంబశివరావు, శ్రీమతి సుగుణ దంపతుల కుమార్తె తేజస్వి వివాహ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన నలుగు కార్యక్రమంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వధువు తేజస్విని ఆశీర్వదించారు. వధువుకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు నిండాలని, దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక


వరుడు సునీల్ కుమార్‌ను ఆశీర్వదిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

ప్రజా ప్రతినిధులు మండల కన్వీనర్, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, స్నేహితులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు



వధువు తేజస్విని ఆశీర్వదిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

# నేడు మంత్రి కొలుసు పార్థసారథి రాక

**నెల్లూరు, అక్టోబర్ 30 :**
రాష్ట్ర హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఈ నెల 31 (శుక్రవారం) న జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
మంత్రి అక్టోబర్ 31వ తేదీ ఉదయం 6.00 గంటలకు కృష్ణా జిల్లా, తాడిగడప వివాన్ కేఎంవీ రెసిడెన్సీ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, ఉదయం 9.00 గంటలకు నెల్లూరు హోటల్ మినర్వా గ్రాండ్ కు చేరుకుంటారు. అనంతరం ఉదయం 10.00 గంటలకు హోటల్ మినర్వా గ్రాండ్ నుండి బయలుదేరి, ఉదయం 10.05 గంటలకు నెల్లూరు నగరంలోని మగుంట లేఅవుట్స్‌లోని అనిల్ గార్డెన్స్ వద్ద జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొంటారు.వివాహ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 1.45 గంటలకు అనిల్ గార్డెన్స్ నుండి బయలుదేరి, మధ్యాహ్నం 2.00 గంటలకు స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయం చేరుకుంటారు.మధ్యాహ్నం 2.00 గంటల నుండి 2.30 గంటల వరకు ప్రెస్ మీట్ లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా టీడీపీ కార్యాలయం నుండి బయలుదేరి, మధ్యాహ్నం2.40 గంటలకు హోటల్ మినర్వా గ్రాండ్ చేరుకుంటారు.అక్కడ కొంతసేపు విశ్రాంతి తీసుకుని, మధ్యాహ్నం 3.30 గంటలకు హోటల్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, సాయంత్రం 6.30 గంటలకు కృష్ణా జిల్లా, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని వివాన్ కేఎంవీ రెసిడెన్సీ చేరుకుంటారని పేర్కొన్నారు.

# చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

## వేమిరెడ్డి దంపతుల ఉదారత..

**నెల్లూరు, అక్టోబర్ 30:**
మహిళకు తోపుడు బండి యిచ్చి ఆమె జీవనోపాధికి చేయూత ఇచ్చారు వేమిరెడ్డి దంపతులు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలోఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు బుచ్చిరెడ్డి పాళెం పట్టణ పరిధిలోని కాశీ పాళెం ప్రాంతానికి చెందిన కూరగాయల వ్యాపారం చేసుకునే రాణి అనే పేద మహిళకు తోపుడు బండి యిచ్చి ఆదుకున్నారు.వారు ఈ సందర్భంగా జీవనోపాధి కోసం కష్టపడుతున్న చిరు వ్యాపారులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేయూత యివ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు చేసిన ఈ సహాయం తాను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చిరు వ్యాపారి రాణి అనే మహిళ వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కెవి.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.


వేమిరెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన వ్యాపారస్తులు

# మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం తగదు

## కోటి సంతకాల సేకరణ పోస్టల్ విడుదల.. వైకాపా పరిశీలకులు నార్పల సత్యనారాయణ రెడ్డి..

**యాడికి, అక్టోబర్ 30 :**
యాడికి మండలం రాయల చెరువు గ్రామంలో గురువారం వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి. తాడిపత్రి మాజీఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల కన్వీనర్. తూట్రాలపల్లి సర్పంచ్ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి నియోజకవర్గం పరిశీలుకులు నార్పల సత్యనారాయణ రెడ్డి. స్టేట్ జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి. మండల కన్వీనర్ సంజీవ రాయుడు. నాయకుడు నగరూరు బ్రహ్మానందరెడ్డి తలారి నాగేష్. తదితర నాయకులు మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడం తగదనీ పేర్కొన్నారు . మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం ను నిరసిస్తూ , దాని వల్ల కలిగే నష్టాలను, పేద విద్యార్థులు పడే కష్టాలను ప్రజలకు వైస్సార్సీపీ తాడిపత్రి నియోజకవర్గం పరిశీలకులు నార్పల సత్యనారాయణ రెడ్డి. వెంకట్రామిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి మండల కన్వీనర్ సంజీవరాయుడు వివరిస్తూ గతంలో మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన లో పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ పథకంతో ఎంతో మంది ప్రజలు ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకున్నారు. అలాగే పేద విద్యార్థుల చదువుల కోసం ఫీజులు తగ్గించడం ఏర్పాటు చేశారు వీటి వలన విద్యార్థులు చదువుకొని ఈనాడు నగరాలలో ఉద్యోగం చేస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన తండ్రియుడు బాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 24 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐదు సంవత్సరాల లో రెండు సంవత్సరాలు కరోనాతో రాష్ట్రం అతలాకుతలం కాగా ప్రజల కోసం సచివాలయం వాలంటీర్ల ద్వారా సేవలందించారు. మిగతా మూడు సంవత్సరాల అధికారంలో ప్రజా సేవల కోసం వైద్యం విద్య సంక్షేమ పథకాలపై పరిపాలన సాగించారు పేద విద్యార్థుల కోసం రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి అందులో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభం చేశారు మిగతా 12 మెడికల్ కళాశాలలో దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని వాటినే ఈ ప్రభుత్వం పూర్తి చేయకుండా మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరవం చేయడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. 17 మెడికల్ కళాశాలల వలన ఆ గ్రామాలలో 17 వైద్యశాలలు కూడా అందుబాటులోకి వస్తాయని వాటి వల్ల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు. వైసీపీ నాయకులు గ్రామాలలో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలోనూ వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కాకుండా కోటి సంతకాల సేకరణ లో భాగంగా ప్రతి ఒక్కరూ సంతకాలు సేకరించి వాటిని నాయకుడు గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్తారని తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాలల ప్రైవేటుపరం ను వ్యతిరేకిస్తూ నాయకులు పోస్టర్ విడుదల చేసి సంతకాల సేకరణ నిర్వహించారు.


పోస్టర్లు విడుదల చేస్తున్న వైకాపా నేతలు

ఈ కార్యక్రమంలో వైసిపి తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకులు నార్పల సత్యనారాయణరెడ్డి. స్టేట్ జాయింట్ సెక్రెటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి.నాగరూరు బ్రహ్మానందరెడ్డి. కన్వీనర్ సంజీవరాయుడు. తలారి నాగేష్. పద్మనాభపురెడ్డి. చిక్కేపల్లి అశోక్ రెడ్డి. గుడిపాడు వెంకట్రామిరెడ్డి. చలమారెడ్డి. కమలపాడు భాస్కర్ రెడ్డి. ప్రవీణ్. పంపి రెడ్డి. నాగేంద్రరెడ్డి కృష్ణారెడ్డి. కేశవరెడ్డి రామకృష్ణారెడ్డి. వికలాంగుల నాయకుడు ఉపేంద్ర గౌడ్. ముత్యాలరెడ్డి బుజ్జి. మల్లికార్జున. రసీద శివకేశవరెడ్డి. దైవాలమడుగు. మోపిరెడ్డి. చందన శివ. వాసుదేవారెడ్డి.అది. కోన ఉప్పలపాడు బలగంగయ్య. దేవనాథరెడ్డి జగదీశ్వరరెడ్డి. జగదీశ్వర్ నాయుడు. గుడిపాడు రాముడు. జయుడు మల్లికార్జున మారుతీకుమార్ రామకృష్ణ చెన్నప్ప. రంగా. రసూల్ సాంబ శివుడు. కృష్ణారెడ్డి. హనుమంతరెడ్డి. జిలాన్ నారాయణరెడ్డి.దేవేంద్ర. సుదర్శన్. రుక్మారెడ్డి రామాంజనేయులు. రామసుబ్బారెడ్డి. లక్ష్మీనాథరెడ్డి నాగభూషణంరెడ్డి. రమేష్ రెడ్డి. ఆదినారాయణరెడ్డి.లక్ష్మీరెడ్డి రమనందరెడ్డి. కుమార్ భీమాషశ్వరరెడ్డి భాస్కరెడ్డి. నారాయణరెడ్డి. గంగన్న లక్ష్మీనారాయణ. వెంకటశివారెడ్డి. లింగామయ్య నాగిరెడ్డి వాసు నాగరాజు నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు


మెడికల్ కళాశాల ప్రైవేటీకర వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్న దృశ్యం.
మాట్లాడుతున్న తాడిపత్రి వైసిపి పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి వైసీపీ నాయకులు

# రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైన కాలువపల్లి విద్యార్థిని హారిక

### అభినందించిన డివైఈఓ మల్లారెడ్డి ఎంఈఓ -2 హరికృష్ణ, హెచ్ఎం ఉషారాణి..

**బెళుగుప్ప, అక్టోబర్ 30:**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నియోజకవర్గపు స్థాయిలో గురువారం ఉరవకొండలో నిర్వహించిన నియోజకవర్గపు స్థాయి వ్యాసరచన, వకృత్వ, క్విజ్ తదితర విభాగాలలో అత్యంత ప్రతిభను కనబరిచి ఉరవకొండ నియోజకవర్గం నుంచి రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి బెళుగుప్ప మండలం కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హారిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా ప్రతినిధుల సభ ఐన అసెంబ్లీ నిర్వహణ, ముఖ్యమంత్రి ఎన్నిక, మంత్రుల అధికారాలు, సభ్యుల పాత్ర, విధివిధానాలు, తదితర కార్యక్రమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క విద్యార్థినిని ఎంపిక చేసి, అమరావతిలో ఒక మాక్ అసెంబ్లీ నిర్వహించాలని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయడానికి గత వారం రోజులుగా నిర్వహించిన (వ్యాసరచన వకృత్వ, క్విజ్ )వివిధ పోటీలలో భాగంగా గురువారం నియోజకవర్గం కేంద్రమైన ఉరవకొండలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ నియోజకవర్గపు పోటీలలో పాల్గొన్నారు. అందులో బెళుగుప్ప మండలం కాలువ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని లహరి అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే మాక్ అసెంబ్లీకి ఎంపికయింది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గమైన ఉరవకొండ నుంచి రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి బెళుగుప్ప మండలం కాలువపల్లి హై స్కూల్ నుంచి లహరి ఎంపిక కావడం విశేషం. రాష్ట్రస్థాయిలో జరిగే మాక్ అసెంబ్లీకి ఎంపికైన లహరిని డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు అభినందించారు. ముఖ్యంగా లహరి ని ప్రోత్సహిస్తూ, రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీ వరకు తీసుకు వెళ్లడానికి కృషిచేసిన గైడ్ టీచర్ కృష్ణా నాయక్, హెచ్ఎం ఉషారాణి ని వారు ప్రత్యేకంగా అభినందించారు.




హారికను అభినందిస్తున్న ఎంఈఓ ఈశ్వరప్ప,న్యాయ నిర్ణేతలు


జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# మెగా జాబ్ మేళా బ్రోచర్ విడుదల

### రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీన్ మాధవ్..

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 30**
డిసెంబర్ 13న గుంటూరులో నిర్వహించే మెగా జాబ్మేళా బ్రోచర్ గురువారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంతో అనంతపురంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీన్ మాధవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలలో ఉన్నటువంటి నిరుద్యోగ బ్రాహ్మణ యువతీ యువకులు కుఇది ఒక గొప్ప అవకాశం అని మెగా జాబు మేళాను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు మెగా జాబు మేళాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలు అన్ని తాలూకాలు లో ఉన్నటువంటి బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ గౌరవనీయులు ఆలూరు లక్ష్మీ నరసింహ శాస్త్రి జిల్లా అధ్యక్షులు సి వి మురళీధర్ ప్రధాన కార్యదర్శికరణం రామ సుబ్బారావు నార్పల మారుతి నరసింహం కొనకంచి మురళి రాష్ట్ర మహిళా విభాగం దాక్షాయిని సంకేపల్లి సత్యనారాయణ శర్మఏ సి ఎస్ ప్రసాద్ రిటైర్డ్ డిఎస్పి శేషశయనం పోలేపల్లి నాగభూషణం గారు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగజ్యోతి దుర్గ పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

## మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు.. డివైఈవో మల్లారెడ్డి..

**బెళుగుప్ప, అక్టోబర్ 30:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని డివైఈవో మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం బెళుగుప్ప మండలం పరిధిలోని గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ( డివైఈవో )మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, ప్రస్తుత ప్రపంచంలో క్రీడాకారులు అత్యంత ప్రముఖ స్థానం కలిగి ఉన్నారన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ ఇస్తుందని, కొన్ని సందర్భాల్లో క్రీడాకారులకు ఇచ్చే మెరిట్ సర్టిఫికెట్లు ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అందుకే విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించి బంగారు భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. ఈ పాఠశాలలో ఏ కార్యక్రమం అయినా తలపెట్టిన దిగ్విజయంగా పూర్తి అవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. ఈ అథ్లెటిక్స్ పోటీలలో మొదటి, ద్వితీయ,స్థానంలో గెలుపొందిన క్రీడాకారులు నేడు శుక్రవారం కళ్యాణదుర్గం కరణం చిక్కప్ప గర్ల్స్ హై స్కూల్ లో డివిజనల్ స్థాయిలో జరగబోవు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈవో మల్లారెడ్డి ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, వెంకటరాముడు,వెంకటేష్, పీడీలు గోపాల్ రెడ్డి, తిమ్మరాజు, రాఘవేంద్ర, పద్మజ, తదితరులు పాల్గొన్నారు...


క్రీడాకారులతో మాట్లాడుతున్న డివైఈవో మల్లారెడ్డి


అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభిస్తున్న డివైఈవో మల్లారెడ్డి. డివిజనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న డివైఈవో మల్లారెడ్డి, హెచ్ఎం రామాంజనేయులు పీడీలు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలన

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్..

**దోర్నాల, అక్టోబర్ 30 :**
తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. వరద బాధితులతో మాట్లాడుతూ వారికి ఆర్థిక సాయం అందించారు. పుల్లలచెరువు మండలం ఐటీవరం గ్రామ పంచాయితీ సిద్దెనపాలెం గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇళ్లు కూలి నిరాశ్రయులుగా మిగిలిన వృద్ధ దంపతులకు తక్షణ సహాయం కింద 50 కిలోల బియ్యం, వంట సామాగ్రి, కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్


వరద బాధితులతో మాట్లాడుతున్న ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో సౌదీ నుంచి అనంత చేరుకున్న నిజాం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 30:**
ఉపాధి కోసం సౌదీ దేశానికి వెళ్లి అక్కడ చిక్కుకున్న అనంతపురం కు చెందిన నిజాంను.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పిన మాట ప్రకారం అనంతపురానికి తీసుకొచ్చారు. నగరంలోని ఆజాద్ నగర్ కు చెందిన నిజాం పై సౌదీలో ఓనర్లు నిత్యం దాడి చేస్తూ చిత్రహింసలకు గురి చేశారు. చివరకు అతన్ని బయటికి నెట్టివేయడంతో సౌదీ లో కనీసం తినేందుకు తిండి కూడా లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదనను వెల్లడించారు. ఈ వీడియో వైరల్ గా మారడంతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందించారు. మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ఆజాద్ నగర్ లో ఉన్న నిజాం ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంటనే తన స్నేహితుల ద్వారా సౌదీలోని జెడ్డాలో ఉన్న నిజాంను కలిసేలా చేశారు. అనంతరం వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలుగు అసోసియేషన్ వారికి నిజాంను అప్పజెప్పారు. జెడ్డా నుంచి సౌదీ రాజధాని రియాద్ కు నిజాంను తీసుకొచ్చారు. అక్కడ నుంచి అనంతపురం తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని అంశాలు అధికారులతో మాట్లాడారు. గురువారం సాయంత్రం నిజాం సౌదీ నుంచి అనంతపురం చేరుకున్నారు. ఆజాద్ నగర్ కు చేరుకోగానే నిజాం కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప మలుఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది నిజాం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అక్కడ ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చులను కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎమ్మెల్యే అందిస్తారన్నారు. అలాగే సొంత ఇల్లు కూడా మంజూరు చేస్తారని చెప్పారు.

# కనేకల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ

**కనేకల్, అక్టోబర్ 30:**
కనేకల్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పోలీస్ స్టేషను జిల్లా అధికారులు గురువారం తనిఖీ చేశారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారి నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ చంద్రశేఖర రావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్స్చేంజ్ అధికారి రామ్మోహన్ రెడ్డి గురువారం రికార్డులను పరిశీలించారు. నగరంలోని మద్యం షాపులను సందర్శించి షాపుల షాపుల వద్ద వినియోగదారులు కొనుగోలు చేసే మద్యం మాన్యమైనదో నకిలీదో వారే స్వయంగా వారి సొంత మొబైల్ ఫోన్ నుండి స్కాన్ చేసి కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేసిన ఎక్స్చేంజ్ సురక్ష మొబైల్ యాప్ గురించి అవగాహన కల్పించి ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ గురించి కరపత్రాలు,మద్యం వినియోగదారులకు పంపిణీ చేశారు.


కనేకల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ స్టేషన్లో రికార్డునలు తనిఖీ చేస్తున్న జిల్లా ప్రొహిబిషన్ అధికారులు

అదేవిధంగా ప్రతి మద్యం సీసాను స్కాన్ చేసి అమ్మాలని మరియు ప్రతి మద్యం షాపు నందు ఖచ్చితమైన స్టాక్ రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని నౌకరులని మద్యం యజమానులు ఆదేశించారు. నకిలీ మద్యంపై నిరంతర నిఘాతో కట్టడి చేయాలని కర్ణాటక మద్యం రాకుండా కర్ణాటక బోర్డర్లో నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు బెల్ట్ షాపులు ఎక్కడ ఉండకూడదని ప్రభుత్వం నియమం నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ కలిగిన మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే చట్టపరంగా కఠిన దండన తప్పదని లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు పాత్ర ఇస్తే ఎంతటి వారైనా ఉపయోగించమని ఆదేశించారు. అదేవిధంగా అన్ని మద్యం షాపులు వద్ద ఎక్స్చేంజ్ సురక్ష మొబైల్ యాప్ గురించిన గోడపత్రాలని అతికించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనేకల్ ప్రొహిబిషన్ ఎక్స్చేంజ్ ఇన్స్పెక్టర్ ఉమాబాయి కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


మద్యమం షాపు వద్ద యాప్పై అవగాహన కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు

# పెద్దపేటలో ఫీవర్ సర్వే

### మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు..

**యాడికి, అక్టోబర్ 30 :**
యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో గురువారం యాడికి ప్రభుత్వ వైద్య అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశా ను ప్రకారం యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ గారి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు గురువారం ప్రాథమిక కేంద్రం యాడికి నందు గల యాడికి నాలుగో సచివాలయము నందు గల పెద్ద పేట గ్రామంలో హౌస్ టు హౌస్ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినది వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి. డ్రై డే ఫ్రైడే గురించి వివరించడం జరిగింది గ్రామమునందు ఇళ్లలో నీరు తొట్ల నందుగల లార్వాను శుభ్రపరిచి మరియు ప్రజలకు డెంగు మలేరియా టైఫాయిడ్ మొదలగు జ్వరాలు గురించి వివరించారు ఇళ్లలోని నీటి తొట్లను ప్రతి శుక్రవారం కడిగి ఒక గంట ఆరబెట్టిన తర్వాత తొట్లను నీటితో నింపుకొనవలెనని తెలియజేశారు. గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సి హెచ్ ఓ జుబేదా. మేల్ అండ్ ఫిమేల్ సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్. హెల్త్ అసిస్టెంట్ శరత్ ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశా కార్యకర్త మల్లేశ్వరి మొదలగు వారు పాల్గొన్నారు.


పెద్దపేటలో ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వే నిర్వహిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు


పెద్దపేటలో ప్రజలకు అవగాహన కలిగిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు వైద్య సిబ్బంది

## తామర స్కూల్‌కు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

### నటుడు విజయ్ శంకర్..

**పాతపట్నం, అక్టోబర్ 30:**
తామర ప్రాధమిక పాఠశాలలలో చదువుకుని నేడు సినీ రంగంలో నటుడుగా స్థిరపడిన హీరో విజయ్ శంకర్ విద్యార్థుల త్రాగునీటి అవసరార్ధం పాఠశాలకు 20 వేల రూపాయలు విలువైన మంచినీటి ప్యూరిఫయర్ ను బహుమతిగా తామర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ. మోహిని పాఠశాల సిబ్బంది రవి,పుష్పలత,దుర్గారావు, కృష్ణారావు లకు ఆయన తరుపున వారి మిత్రలు చంటి, వసంత్ లు అందజేశారు. ఇంతటి మంచి బహుమతిని అందించిన హీరో కి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.





వాటర్ ప్యూరిఫైయర్ అందించిన దృశ్యం

## అంతర్జాతీయ పొదుపు దినోత్సవం

**పాతపట్నం, అక్టోబర్ 30:**
నేటి పొదుపు రేపటి మదుపు అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాతపట్నం ప్రధానోపాధ్యాయులు ఎస్ వైకుంఠ రావు అన్నారు. పాఠశాల లో గురువారం నాడు నల్ల తారక రామారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ పొదుపు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు వల్ల ఆర్థిక భద్రత లభిస్తుందని భవిష్యత్తు కు భరోసా ఉంటుందన్నారు. ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందుకే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు సంఘాలను ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

## 1 నుంచి వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ

**గంగవరం, అక్టోబర్ 30:**
పలమనేరు సమీపంలోని గంగవరం, సాయి గార్డెన్ సిటీలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ ౦హోత్సవాలు నవంబర్ 1 నుండి నవంబర్ 3, 2025 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు రోజుల పాటు జరిగే ఈ పుణ్యకార్యాలు వైదిక సంప్రదాయాల ప్రకారం యాగశాల కార్యక్రమాలు, హోమాలు, అర్చనలు, పూర్ణాహుతి వంటి ఘట్టాలతో నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రధానంగా సోమవారం ఉదయం 9:15 గంటల నుండి 10:15 గంటల మధ్య శ్రీ అభయ ఆంజనేయ స్వామి మరియు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ శ్రీ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల ద్వారా జరగనుంది.ఇందులో భాగంగా శనివారం)సాయంత్రం 5:00 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, కలశ ప్రతిష్ఠాపన, ఆదివారం ఉదయం 7:30 గంటలకు నవగ్రహ పూజలు, శ్రీరామ మూల మంత్ర హోమం, ఆంజనేయ–సుబ్రహ్మణ్య హోమాలు, వేదపారాయణం, నవంబర్ 3 (సోమవారం): ఉదయం 7:00 గంటల నుండి విగ్రహ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, గోపూజ, పూర్ణాహుతి, దివ్య దర్శనం, తీర్థప్రసాద వితరణ జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ చారిత్రక ప్రతిష్ఠా మహోత్సవంలో సాయి గార్డెన్ సిటీ నివాసితులు మరియు సమీప ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ స్వామి వారి దివ్య ఆశీర్వాదాన్ని పొందాలని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుణశేఖరన్, లక్ష్మీ నారాయణ, మోహన్ రెడ్డి, దేవనాథ రెడ్డి, వెంకటేశు, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్, దేవకుమార్, బైరాగి, తులసినాదం నాయుడు, రవిచంద్ర రెడ్డి, ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.




సమావేశమైన ఆలయ కమిటీ సభ్యులు

# మహిళా భద్రత మనందరి బాధ్యత

## శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం..

**పాతపట్నం, అక్టోబర్ 30:**
పాతపట్నం అమరజ్యోతి పాఠశాలలో గురువారం విద్యార్థినిలకు శక్తి యాప్ ప్రాముఖ్యతపై విలువైన అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, టెక్కలి డివిజన్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థినిలలో సురక్షిత భావన కలిగించడం, ఆపద సమయంలో తక్షణ సహాయం అందించేందుకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. శక్తి ఇన్చార్జ్ ఎం. గిరిధర్ మాట్లాడుతూ "శక్తి యాప్ ఒక్క బటన్ నొక్కగానే మీకు రక్షణ అందించే స్నేహితురాలు. ప్రతి విద్యార్థిని దాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలి," అన్నారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, యాంటీ డ్రగ్స్ అవగాహన, ట్రాఫిక్ సేఫ్టీ, బాల్యవివాహ నిరోధక చట్టం వంటి అంశాలపై విద్యార్థినులకు విపులంగా వివరించారు. "ఆపద సమయాల్లో డయల్ 112 లేదా ఎస్ఓఎస్ బటన్ ద్వారా సహాయం పొందవచ్చని" అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ, మహిళా ఉపాధ్యాయులు, శక్తి టీమ్ సభ్యురాలు ద్రాక్షాయని పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "ప్రతీ అమ్మాయి ధైర్యంగా ముందుకు సాగాలి. సాంకేతికతను వినియోగించి రక్షణను స్వయంగా సాధించాలి. సమాజం ప్రతి మహిళకు రక్షణ కవచం కావాలి." అని మంచి సందేశాన్ని ఇచ్చారు..



మాట్లాడుతున్న శక్తి ఇన్చార్జ్ ఎం. గిరిధర్



హాజరైన విద్యార్థినులు

# రైతులకు అందుబాటులో ప్రకృతి సాగు ఎరువులు

## ఎల్ఎన్ పేటలో బంగారమ్మ తల్లి వనరుల కేంద్రం ఏర్పాటు ..

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 30:**
శ్రీకాకుళం జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలం లోని లక్ష్మీ నర్సు పేట గ్రామంలో బంగారమ్మ తల్లి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ( బి ఆర్సీ) గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం టి సూర్య నారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం వల్ల రైతులకు అన్ని రకాల తెగుళ్లు, పురుగుల నివారణకు కావలసిన కషాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అలానే నిల్వ ఉన్న కషాయాలు కూడా తయారు చేసి ఉంచడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం రబీ సీజన్ సంబంధించి ఆర్ డిఎస్ కిట్స్ ప్రకృతి వ్యవసాయ వనరులు కేంద్రం వద్ద లభించునని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ముగడ.జనార్ధనరావు, బి ఆర్ సి ఓనర్ కళ్ళెంపూడి నాగవరప్రసాద్,యూనిట్ ఇన్చార్జి లలిత, ఐసిఆర్పిలు పవన్, భవాని, పూజ పూర్ణా రావు, జ్యోతి,ముగడ.సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి వనరుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జనార్ధన రావు



ప్రకృతి వనరుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జనార్ధన రావు

# పాతపట్నం వ్యవసాయ మార్కెట్ సాధారణ సమావేశం

## ఎమ్మెల్యే గోవిందరావు..

**పాతపట్నం, అక్టోబర్ 30:**
పాతపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో గురువారం నాడు నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సమిష్టిగా కృషి చేయాలి. రైతులు సౌకర్యవంతంగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ముందుకు వెళ్లాలి" అన్నారు. అలాగే, రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కొత్త గోడౌన్లు, తూకం యంత్రాలు, నీటి వసతులు మరియు షేడ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రైతు ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి చర్య తీసుకుంటున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, అధికారులు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు



హాజరైన రైతులు

## నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

### డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నరసింహులు..

**పాతపట్నం, అక్టోబర్ 30:**
కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్‌లో సిబ్బంది అందరూ తమకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని పశుసంవర్ధక శాఖ టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్ నరసింహులు ఆదేశించారు ప్రాంతీయ పశు వైద్యశాల పాతపట్నంలో ఆయన పాతపట్నం మెలియాపుట్టి మండలాల డాక్టర్లు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది కూడా తమకు నిర్దేశించిన లక్ష్యాలను కచ్చితంగా చేరుకోవాలని కోరారు. కాలానుగుణంగా వేస్తున్న టీకాలను క్రమం తప్పకుండా ప్రతి గ్రామంలోనూ వేయాలని సూచించారు. సెక్స్ సార్టెడ్ సేమన్ పట్ల పాడి రైతులందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పశుగ్రాస పెంపకం, మినీ గోకులం లక్ష్యాలను సాధించాలని కోరారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ ప్రతి ఒక్క పాడి రైతుకి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గురువారం తప్పనిసరిగా కో ళ్లకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. గొర్రెలకు మరియు మేకలకు నట్టల నివారణ మందులు త్వరలో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు, డాక్టర్లు డాక్టర్ పి అనిల్ ,డాక్టర్ బి శ్రీవాణి ,డాక్టర్ కే మౌనిక మరియు పాతపట్నం మెలియాపుట్టి మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నరసింహులు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన సమన్వయ కర్త రంగస్వామి

**రోళ్ల, అక్టోబర్ 30:**
మండలంలోని దోమ్మరహట్టి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు బాబు రెడ్డి,ఎర్రప్ప ల సోదరులు రాజప్ప వివాహ వేడుకలు స్థానిక లక్ష్మి నరసింహ స్వామి కల్యాణమంటపం లో జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకల్లో మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి, బాబు రెడ్డి, తిమ్మరాజు, ధనుంజయ్ పాల్గొన్ని వధువు వరులను అశిర్వదించారు.



వేడుకల్లో పాల్గొన్న జనసేన నాయకులు

## తప్పిపోయిన బాలికల కేసు సుఖాంతం

**గాలివీడు, అక్టోబర్ 30:**
అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, అరవీడు గ్రామానికి చెందిన ఇద్దరు ఎనిమిదో తరగతి బాలికలు జాస్మిన్, జుబేదా తప్పిపోయిన కేసును జిల్లా పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించారు. తప్పిపోయిన బాలికలను నెల్లూరు జిల్లాలోని కసుమూరు దర్గా వద్ద గుర్తించారు. వెంకటాచలం సత్రం పోలీసుల సహకారంతో బాలికలను సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. బాలికలను నెల్లూరు పట్టణంలోని వన్ స్టాప్ సెంటర్‌లో తాత్కాలికంగా సురక్షితంగా ఉంచారు. ఎస్పీ ఆదేశాల మేరకు, గాలివీడు ఎస్సై రామకృష్ణ, మహిళా పిఎస్ఐ సుస్మిత ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం బాలికలను జిల్లాకు తీసుకురావడానికి నెల్లూరు బయలుదేరింది.

# వైభవంగా శ్రీ లక్ష్మీదేవికి గంగపూజ

**అమరాపురం, అక్టోబర్ 30:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి మరియు అజయ్ స్వామి దేవస్థానం దగ్గర నూతనంగా వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొత్తగా దేవస్థానం నిర్మించి దేవస్థానంలో పురాతన విగ్రహం లేనందున కొత్తగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు గురువారం గంగా పూజ పుణ్య హోమం కలసస్థాపన, ఇత్యాది హోమాలు పూజలు అర్చకులు జోగప్ప స్వామి శ్రీ సిద్ధార్థ స్వామి నిర్వహించారు. శ్రీ అంజయ్య స్వామికి విశేష పూజలు, పూలతో అలంకరణ నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు అర్చకులు జోగప్ప స్వామి , శ్రీ సిద్ధార్థ స్వామి మహా మంగళహారతి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈనెల 31న శుక్రవారం తెల్లవారుజాము నుండి నేత్రో నిలన, స్థిర బిందు, శ్రీ లక్ష్మీదేవి ప్రతిష్టాపన , విశేష పూజలు, అమ్మవారికి పూలతో అలంకరణ మహా మంగళ హారతి తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు ఆలయ అర్చకులు జోగప్ప స్వామి, సిద్ధార్థ స్వామి తెలిపారు. లక్ష్మీదేవి ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొనాలని వారు కోరారు.



కళాశాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు





శ్రీ లక్ష్మీదేవి ప్రతిష్ఠ పూజలకు సిద్ధం చేసిన దృశ్యం. అజ్జయ్య స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# సహజ వనరుల నిర్వహణపై అధ్యయనం

## ఉమ్మడి భూములను పరిశీలించిన ఆర్‌డబ్ల్యూఐ అనుబంధ సంస్థ ప్రతినిధులు

**తనకల్లు, అక్టోబర్ 30:**
తనకల్లు మండలంలో జనజాగృతి సంస్థ 1986 నుండి సహజ వనరుల నిర్వహణపై చేసిన పనులను ఆర్‌డబ్ల్యూఐ అనుబంధ సంస్థ ప్రతినిధులు తనిఖీ చేశారు. సిసి ట్రెంచ్, ట్రగరు ట్రెంచ్, బండ్ ఫార్మషన్, ఏరియా ట్రీట్మెంట్, బండ్ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, పేర్క్యులేషన్ ట్యాంక్, ఫారంఫండ్ స్టోన్ గాల్లిప్లెక్, రాక్ పిల్ డామ్స్, స్టోన్ బండింగ్, ఫార్మబండింగ్ విత్ రివట్మెంట్, చెక్ డ్యామ్, చెరువులు, కుంటలు, డ్రైనేజ్ లైన్స్, మొదలైనవి రిజిటివ్ వాల్యూ పైనుండి క్రిందకు వంటి అంశాలపైన జనజాగృతి సంస్థ నిర్వహిస్తున్న రాయలసీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మళ్ళిరెడ్డి పల్లి పంచాయతీ లోని పెద్దపల్లి, నక్కరాళ్ల తాండ, సుబ్బారాయని పల్లి, నడిమికుంట పల్లి, ఒడ్డుమరవ పల్లి,దండువారిపల్లి గ్రామాలలో ఆర్ డబ్ల్యూ ఐ అనుబంధ సంస్థలు వాసన్, ఎఫ్ఇఎస్, ఎ పి మాస్, సి ఎస్ ఏ, రెడ్స్ లనుండి 45 మంది ప్రతినిధులతో కలసి ఎఫ్ఇఎస్ " యాప్ " ద్వారా పైన తెలిపిన సహజ వనరుల నిర్వహణ పై మూడు రోజుల పాటు వాసన్ సంస్థ శిక్షణ. ఇవ్వడాన్ని పరిశీలించారు.



నీటి కుంటను పరిశీలిస్తున్న దృశ్యం





చెక్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఐ అనుబంధ సంస్థ ప్రతినిధులు


# మహాకాళిగా కన్నడనటి






మహాకాళిగాకన్నడనటిభూమి శెట్టితన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందుల ోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.


# మార్చ్ 19న లాక్ చేసిన టాక్సిస్




'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీన్‌ఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో

# నేడు బాహుబలి 3 ఎపిక్ విడుదల

బాహుబలి–3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ, అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు. రాజమౌళి వెల్లడించిన ప్రకారం, బాహుబలి ఎపిక్ వెర్షన్ ఇంటర్వెల్‌లో 3డి యానిమేషన్ టీజర్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ టీజర్ ద్వారా బాహుబలి యూనివర్స్ కొనసాగనుందని చెప్పారు. ఈ యానిమేషన్ సీక్వెన్స్ దర్శకుడు ఇషాన్ శుక్లా రూపొందించినట్లు ఆయన




# మహేష్ కొత్త సినిమా విశేషాలు



రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్‌ఎస్‌ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహిస్తున్నారు రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సినిమాలు మొదలుపెట్టేముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఈవెంట్ నిర్వహించడానికి కారణం ఏంటి అనేది మాత్రం తెలియదు. నవంబర్ 15వ తేదీ జరగాల్సిన ఈవెంట్‌కు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభమైనట్లుగా సమాచారం

# నా నటనకు రిటైర్మెంట్ లేదు... రవితేజ



'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు. ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.